www.asthram.com

సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

ఆదివారం 14
సెప్టెంబర్ 2025

సంగారెడ్డి సంచిక :20 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## తగ్గనున్న ఐఓబీ, ఐడీబీఐ బ్యాంకుల ఈఎంఐలు

ఇటీవల పలు బ్యాంకులు రుణాలపై వడ్డీ రేట్లను తగ్గిస్తున్నాయి. తాజాగా రెండు బ్యాంకులు తమ మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ ఆధారిత లెండింగ్ రేట్లను(ఎంసీఎల్ఆర్) సవరించా యి. ఐడీబీఐ బ్యాంకు శుక్రవారం (సెప్టెంబర్ 12) నుంచి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్(ఐఓబీ) సెప్టెంబర్ 15 నుంచి అమల్లోకి వచ్చేలా ఎంసీఎల్ఆర్‌ను సవరించాయి. ఎంసీఎల్ఆర్ అనేది వినియోగదారులు తీసుకునే గృహ, వాహన, వ్యక్తిగత వంటి రిటైల్ రుణాల వడ్డీ రేట్లపై ప్రభావం చూపే ప్రామాణిక రేటు. సాధారణంగా బ్యాంకులు ఎంసీఎల్ఆర్‌ను బెంచ్‌మార్క్‌గా అమలు చేస్తాయి. ఆయా బ్యాంకుల అధికారిక వెబ్‌సైట్ వివరాల ప్రకారం, ఐఓబీ ఓవర్‌నైట్ ఎంసీఎల్ఆర్‌ని 8.05 శాతం నుంచి 8 శాతానికి తగ్గించింది.



## మన ప్రధానుల సంప్రదాయం ఇది కాదు

- మోదీ మణిపూర్ పర్యటనపై ప్రియాంక విమర్శలు
- మణిపూర్‌లో ఘర్షణలు జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోదీ అక్కడ పర్యటనకు వెళ్లడం దురదృష్టకరం
- ప్రమాదాలు, విషాదాలు జరిగినప్పుడు ప్రధానులు వెంటనే అక్కడికి వెళ్తారు.
- స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అందరు ప్రధానులు ఇదే పాటించారు.

# బిల్లుల కోసం ఎదురుచూపులు!

- స్లాబ్ దశకు ఇందిరమ్మ ఇళ్లు!
- సాంకేతిక కారణాలతో లబ్ధిదారుల నిరీక్షణ
- లబ్ధిదారులకు జాప్యం అవుతున్న ఇందిరమ్మ బిల్లులు
- సమస్యలు సరిచేసి బిల్లులు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటున్న ఇంజినీరింగ్ అధికారులు



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ పథకం, సొంత స్థలం ఉన్న పేదలకు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం అందించడం ద్వారా వారి కలలను సాకారం చేసేందుకు ఈ పథకం ప్రారంభించారు. అయితే కొందరు లబ్ధిదారులకు బిల్లుల మంజూరు కావడంలో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో వారిని ఆందోళనకు గురిచేస్తోంది. అధికారులు సాంకేతిక సమస్యలను కారణంగా రావడంలేదని తెలిపారు. దీంతో నెలల తరబడి ఈ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో లబ్ధిదారుల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయి. జాప్యం అవుతున్న మంజూరు బిల్లులు : కరీంనగర్? జిల్లా మల్యాల మండలంలో - మిగతా3లో



## న్యాయంగా రావాల్సిన నీటివాటాను సాధిస్తాం

- ట్రిబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపిస్తాం
- తాగు, సాగునీటితో సహా పరిశ్రమలకు నీటి వినియోగానికి చర్యలు తీసుకుంటాం.
- 811 టీఎంసీల కృష్ణా జలాల్లో రాష్ట్రానికి 71శాతం డిమాండ్ చేస్తున్నాం: మంత్రి ఉత్తమ్
- ట్రిబ్యునల్ విచారణ సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వచ్చి సమీక్షిస్తారు.

హైదరాబాద్

ఈ నెల 23 నుంచి కృష్ణా ట్రిబ్యునల్ విచారణ దృష్ట్యా.. నీటిపారుదల రంగ నిపుణులు, న్యాయ నిపుణులతో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. - మిగతా3లో



## సొంతింటి కలను కాపాడేందుకు 'ఫండ్'

- కేంద్రానికి సుప్రీం సూచన
- దేశ పట్టణీకరణ విధానాలకు అనుగుణంగా ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసేలా చూడాలని స్పష్టం చేసింది
- ఇళ్ల కొనుగోలుదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల్లో నిధులను కేటాయించాల్సిన అవసరం ఉంది



### ఫార్ములా ఈ-రేసు కేసులో
## కీలక పరిణామం

- ఫార్ములా ఈ-రేసు కేసులో ఏసీబీ నివేదిక విజిలెన్స్ కమిషన్ వద్దకు చేరింది
- మరో రెండు రోజుల్లో ఫైల్‌పై విజిలెన్స్ తుది నిర్ణయం తీసుకోనుంది
- అనంతరం, ప్రభుత్వానికి ఫార్ములా ఈ-రేసు కేసు తుది నివేదికను అందజేయనుంది

## కృష్ణా జలాల్లో న్యాయమైన వాటాను సాధించి తీరాలి

- ఏపీ అక్రమ తరలింపును ఆధారాలతో సహా కృష్ణా ట్రిబ్యునల్ ముందుంచాలి
- రేవంత్ రెడ్డి
- రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు బలమైన వాదనలు వినిపించాలని వ్యాఖ్య
- నీటి వాటాను సాధించడంలో కేసీఆర్ విఫలమయ్యారని ఆరోపణ



హైదరాబాద్

కేసీఆర్ నిర్లక్ష్యం కారణంగానే ఆంధ్రప్రదేశ్ కృష్ణా జలాలను తరలించుకుపోయిందని, ఏపీ అక్రమ తరలింపును ఆధారాలతో సహా కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ ముందు నివేదించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ రాష్ట్రానికి న్యాయమైన వాటా సాధించి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ నెల 23 నుంచి 25 వరకు ఢిల్లీలో కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ విచారణ - మిగతా3లో

## రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకుంది
# కేసీఆర్ కుటుంబమే

- హరీష్ రావు, కేటీఆర్‌లకు బీజేపీలో చేరినట్లు నోటీసులు పంపిస్తాం..
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్
- హరీష్ రావు, కేటీఆర్‌లు ప్రధాని మోదీని కలిశారు
- కేటీఆర్ స్థాయిని మించి రాహుల్ గాంధీ గురించి మాట్లాడుతున్నారు
- మానసికంగా బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో విలీనం అయింది



హైదరాబాద్

మాజీ మంత్రి కేటీఆర్‌కు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. హరీష్ రావు, కేటీఆర్‌లు ప్రధాని మోదీని కలిశారని వ్యాఖ్యనించారు. వాళ్ళు బీజేపీలో చేరినట్లు వాళ్లకు కూడా తాము నోటీసులు పంపిస్తామని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని అన్ని పార్టీల ఎమ్మెల్యేలు, ఎంపీలు కలుస్తారని తెలిపారు. కేటీఆర్ స్థాయిని మించి రాహుల్ గాంధీ గురించి మాట్లా డుతున్నారని మండిపడ్డారు. దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసింది గాంధీ కుటుంబమని చెప్పారు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకుంది కేసీఆర్ కుటుంబమని విమర్శించారు. ఈ మేరకు ఆయన శనివారం - మిగతా3లో



## ఐజ్వాల్‌కు చారిత్రక దినం

- ఐజ్వాల్‌కు నేడు చారిత్రక దినం అని, రైల్వే మ్యాప్‌లో మిజోరాంలోని ఐజ్వాల్‌కు స్థానం దొరికింది
- ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ భారతదేశానిదే
- ఈశాన్య రాష్ట్రాల ఆర్థిక కారిడార్‌లో మిజోరం కీలక పాత్ర పోషిస్తున్నది

## గ్రూప్ 1 పోస్టుల వ్యవహారం..
## అప్పీల్‌కు వెళ్లాలనుకోవడం సిగ్గుచేటు

- అభ్యర్థులను మంత్రులు, అధికారులు రూ.లక్షలు లంచం అడిగారు
- ఈ అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు
- తప్పు దిద్దుకోకుండా అప్పీల్‌కు వెళ్లాలనుకోవడం సరికాదు
- 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశారు



హైదరాబాద్

గ్రూప్ 1 పోస్టులకు రూ.లక్షలు లంచం తీసుకున్నట్లు ఆరోపణలున్నాయని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అభ్యర్థులను మంత్రులు, అధికారులు రూ.లక్షలు లంచం అడిగారన్నారు. ఈ అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. గ్రూప్-1 జవాబు పత్రాలను పునర్ మూల్యాంకనం చేయించాలని.. లేదంటే పరీక్షలను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం అప్పీల్‌కు వెళ్లాలనుకోవడం సిగ్గుచేటన్నారు. తప్పు దిద్దుకోకుండా - మిగతా3లో

# 12 సంవత్సరాల తర్వాత కొట్టుకున్న కేసులో రాజీ పడిన అన్నా చెల్లెలు

**రాజీమార్గం రాజమార్గం**
**కేసులో రాజీ పడితే ఇద్దరూ గెలిచినట్లే**
**గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్**



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** గజ్వేల్ ఇన్స్పెక్టర్ కేసు వివరాలు తెలియపరుస్తూ కేసు వివరాల్లోకి వెళితే ఫిర్యాదిదారుడు నాసిరుద్దీన్, తండ్రి పేరు: అబ్దుల్ నబీ, వయస్సు 40 సంవత్సరాలు, తండ్రి గారికి మరియు ఇతనికి డబ్బుల విషయంలో గొడవలు జరుగుతున్నవి. తేదీ 29- 07- 2012 నాడు సుమారు మధ్యాహ్నం 3 గంటలకు అతడు అతని భార్య ఇంట్లో ఉండగా అతని పెద్దమ్మ కొడుకు అయిన నజీరుద్దీన్ ఫోన్ చేసి మీకు మరియు మీ తండ్రికి డబ్బుల విషయంలో గొడవ ఉన్నది కదా నీవు ఇంటికి రా అని చెప్పినారు. వెంటనే అతడు ఇంటికి వెళ్లేసరికి అతని తండ్రి అబ్దుల్ నబీ తల్లి అజరబి మరియు మహమ్మద్ బిందె ఆలీ మహమ్మద్ షహీద్ రాజ్ మహల్ మరియు బావ షేక్ హుస్సేన్ అతని కొడుకులు నిజాముద్దీన్ షాబుద్దీన్ మొదలగు వారు ఉన్నారు. అప్పుడు ఇతడు అతని తండ్రిని దుబాయ్ నుంచి పంపించిన డబ్బులు లెక్కలు అడుగుతుండగా అతని భావ షేక్ హుస్సేన్ అతని కొడుకులు నిజాముద్దీన్ చెల్లె కొడుకు షాబుద్దీన్ మరియు అతని అక్క మున్ని చెల్లెలు షహీనా కలిసి అతను మరియు అతని భార్యను బూతు మాటలు తిడుతూ చేతులతో చెప్పులతో ఉట్టి గాయపరిచినారని ఫిర్యాదుదారుడు దరఖాస్తు ఇవ్వగా గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. తరువాత ఇంకొక వర్గం వారు కూడా పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు ఇవ్వడం వల్ల కౌంటర్ కేసులు నమోదు చేయడం జరిగింది. క్రైమ్ నెంబర్ 141/2012 324,323,504 క్రైమ్ నెంబర్ 142/2012, 324,504 ఈరోజు జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా ఇరువర్గాలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించిన తర్వాత మెజిస్ట్రేట్ మూల స్వాతి గౌడ్, ఇన్స్పెక్టర్ గారు రవికుమార్ మరియు కోర్ట్ కానిస్టేబుల్ కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శంకర్ గారి చొరవతో ఇరు వర్గాల వారు రాజీపడినారు.

# షాద్ నగర్ లో వేట కొడవళ్లతో ఘర్షణ

**గంతల పృథ్వీ రాజ్ పై దాడి - కత్తిపోట్లు**
**షాద్ నగర్ పట్టణంలో కత్తులు, కర్రలతో అలజడి**
**కుటుంబాల మధ్య తగాదా - హత్యా యత్నానికి కారణం..?**
**ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పృథ్వీరాజ్**
**నేరస్తులను పట్టుకుంటామని సీఐ విజయ్ కుమార్ వెల్లడి**





**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్:** ఇరు కుటుంబాల మధ్య చెలరేగిన చిచ్చు.. ఓ వ్యక్తి హత్యాయత్నానికి దారితీసింది. రోడ్డుపై ఇరువర్గాలు కత్తులు పట్టుకొని నరుక్కునేదాకా పరిస్థితి రావడంతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. కుటుంబాల మధ్య తగాదా చిలికి చిలికి గాలి వానలా మారింది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని కిషన్ పేట రైల్వే గేటు వద్ద జరిగిన ఈ తతంగం స్థానికులు కొందరు మీడియాకు సమాచారం అందజేశారు..పూర్తి వివరాల్లోకి వెళితే.. సీనియర్ నాయకుడు, కాంట్రాక్టర్ గంతల ప్రభు మొదటి భార్య కుమారుడు గంతల పృథ్వీ రాజ్ పై రెండో భార్య కుమారుడు గంతల నందీశ్వర్ కత్తులతో దాడి చేసినట్లు షాద్ నగర్ సిఐ విజయ్ కుమార్ తెలిపారు. ఉదయం తన పిల్లలతో పాల కోసం వెళ్లిన పృథ్వీరాజ్ తిరిగి వస్తుండగా కేశంపేట రైల్వే గేటు వద్ద అటకాయించిన నందీశ్వర్, భరత్ ఇరువురు కలిసి తమ వెంట తెచ్చుకున్న వేట కొడవళ్ళతో పృథ్వీరాజ్ పై హత్యాయత్నానికి ఒడిగట్టారు. రోడ్డుపై అందరు చూస్తుండగానే ఈ సంఘటన జరగడంతో స్థానికులు మహిళలు ఒక్కసారిగా భీతిలిపోయారు. రోడ్డుపై వేటకుడవలతో ఓవైపు రక్తం కారుతున్న మరోవైపు ఇరు వర్గాల చేతుల్లో కూడా కత్తులు కనిపించడం పట్టణంలో వివాదానికి దారితీసింది. ఒకరినొకరు దూషించుకుంటూ రోడ్డుపై హల్చల్ సృష్టించడంతో ఈ సంఘటన తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. ప్రస్తుతం తీవ్ర గాయాల పాలైన పృథ్వీరాజ్ ను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి స్థానికుల సహాయంతో మొదట తరలించారు. ఆ తర్వాత అతనికి మెరుగైన చికిత్స జరుగుతుంది. ఈ ఘాతుకానికి పాల్పడిన నందీశ్వర్, భరత్ ఇరువురిని పోలీసులు పట్టుకొని విచారించాల్సిన అవసరం ఉంది. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టామని సిఐ విజయ్ కుమార్ మీడియా అడిగిన ప్రశ్నకు వివరణ ఇచ్చారు. ఇరు కుటుంబాలలో తలెత్తిన వివాదమే దీనికి కారణమని తెలుస్తోంది. ఇటీవల నందీశ్వర్ వివాహ విషయంలో కొంత వివాదం జరిగిందని తెలుస్తోంది. వివాహానికి సంబంధించి వారి బంధువులలో నందీశ్వర్ కు గంతల వర్గానికి ఎలాంటి సంబంధం లేదని పెళ్లి చెడగొట్టారని, ఉద్దేశపూర్వకంగా జరగడం వివాహం రద్దు కావడం తదితర పరిణామాలతో ఇరువర్గాల మధ్య కక్ష పెరిగిందని తెలుస్తోంది. తన వివాహం చెడగొట్టారని ఉద్దేశంతో పృథ్వీరాజ్ ను అంతమొందించేందుకు నందీశ్వర్ ఈ ఘాతుకానికి పాల్పడి ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారిస్తున్నారు. అంతకుముందు కూడా కుటుంబాల మధ్య కొంత వివాదం ఏర్పడి ఉంది..

# సబ్బండవర్గాల అభివృద్ధికే కృష్ణయ్య పోరాటం

**ఘనంగా టైగర్ కృష్ణన్న జన్మదిన వేడుకలు.!**
**జాతీయ బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణన్న.**
**భారీగా తరలివెళ్లిన షాద్ నగర్ నియోజకవర్గం బీసీ సేన సభ్యులు**
**రంగారెడ్డి జిల్లా బీసీ సేన అధ్యక్షులు సదర్ శ్రీను మరియు అసెంబ్లీ నియోజకవర్గ బీసీ సేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో షాద్ నగర్ నుండి తరలిన బీసీ సేన కుటుంబ సభ్యులు**



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్:** బిసి జాతిపిత బీసీ బిడ్డల ఆశాజ్యోతి టైగర్,పార్లమెంట్ రాజ్యసభ సభ్యుడు,జాతీయ బీసీ సేన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య జన్మదిన వేడుకలు హైదరాబాద్ లోని ఆయన స్వగృహంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణన్న,జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మేకల వెంకటేష్,ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్ షాద్ నగర్ అసెంబ్లీ బీసీ సేన అధ్యక్షులు కత్తి చంద్ర శేఖరప్ప, నియోజకవర్గం కార్యదర్శి భూషణ్ నరేష్, అసెంబ్లీ సోషల్ మీడియా మొగిలేటి నరసింహులు, షాద్ నగర్ టౌన్ మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి,ఫరూక్ నగర్ మహిళ అధ్యక్షురాలు జక్కుల జలజ మండల ఉపాధ్యక్షురాలు స్రవంతి, చౌదరిగుడా మండల అధ్యక్షురాలు జయ శ్రీకాంత్ అధ్యక్షులు రాజు హాజరైయ్యి కేక్ కటింగ్ చేసి భారీ గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణ మాట్లాడుతూ ఆర్.కృష్ణయ్య 50సంవత్సరాల నుంచి బడుగు,బలహీన వర్గాల అభివృద్ధికి నిరంతరం పోరాటం చేస్తూ ఎన్నో విజయాలు సాధించారని తెలిపారు. దేశ చరిత్రలోనే బహుజనుల కొరకు పోరాడుతున్న ఏకైక వ్యక్తి ఆర్.కృష్ణయ్య అని చెప్పారు. సంక్షేమ హాస్టల్లు గురుకుల పాఠశాలలో సన్నబియ్యం పెట్టియడంలో ఆర్.కృష్ణయ్య అన్న పాత్ర కీలకమన్నారు. అదేవిధంగా చట్టసభల 50శాతం రిజర్వేషన్లు కావాలని నిరంతరం పోరాడుతున్న ఏకైక వ్యక్తి ఆర్.కృష్ణయ్య అని గుర్తు చేశారు. ఈ జన్మదిన వేడుకలలో జిల్లేడు చౌదరి గూడ మండల ఉపాధ్యక్షులు పుర్రె రాజు,అమృతం,చౌదర్ గూడా గ్రామ అధ్యక్షులు సి శ్రీకాంత్, ఎలుక కూడా గ్రామ అధ్యక్షులు కే యాదయ్య, బి.బంధయ్య,సి.యాదయ్య,కే.విజయ్ కుమార్ భారీగా బీసీ సేన నాయకులు పాల్గొన్నారు..

## చలో గద్వాల్.. బయలుదేరిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**కేటీఆర్ తో పాటు బయలుదేరిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**
**మాజీ మంత్రులు,ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ నాయకులు**



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్:** ఈరోజు సాయంత్రం 5 గంటలకు గద్వాల జిల్లా కేంద్రంలో జరుగుతున్న గద్వాల్ గర్జన బహిరంగ సభకు హైదరాబాద్ నుండి బయల్దేరిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్,లక్ష్మా రెడ్డి,ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి,ఎమ్మెల్యే కౌసిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి,జైపాల్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ తదితరులు..

## విద్యాశాఖను పూర్తిగా గాలికి వదిలేసిన రేవంత్ ప్రభుత్వం..

**ఇప్పటికైనా విద్యాశాఖ పై నిద్ర వ్యవస్థను వీడనాడాలి..**
**ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్..**



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్:** విద్యకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాల్సిన రాష్ట్ర ప్రభుత్వం దానిని పూర్తిగా గాలికి వదిలేసిందని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ తీవ్రంగా విమర్శించారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేస్తోందని ఆయన ఆరోపించారు.విద్యార్థులు రుణ భారం మోయలేక అర్ధాంతరంగా చదువులు మానేయాల్సిన పరిస్థితి వస్తోంది. పేద, మధ్యతరగతి విద్యార్థులు తమ భవిష్యత్తును కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రూ.8,300 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని , తక్షణమే ఈ మొత్తాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల భవిష్యత్తు మీద చెలగాటం ఆడే ప్రభుత్వాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించబోము. గట్టి గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా విద్యాశాఖపై నిద్ర వ్యవస్థను వీడనాడాలని విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే, విద్యార్థి ఉద్యమంతో ప్రభుత్వానికి గట్టి గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.విద్యకు ప్రాధాన్యం ఇవ్వని పాలనను ఏ విద్యార్థి, ఏ తల్లిదండ్రి సహించరు. రేవంత్ ప్రభుత్వం ఇప్పటికైనా నిద్ర వ్యవస్థను వీడి విద్యా రంగాన్ని కాపాడాలని ఆకాష్ నాయక్ డిమాండ్ చేశారు..ది

## జనగామ నుండి హుస్నాబాద్ వెళ్ళే వాహనాలను గానుగుపహాడ్ గ్రామం నుండి రానివొద్దు అని గ్రామస్తుల ధర్నా



**సామాన్యుడి అస్త్రం జనగామ :** నిలిచిన వాహనాలు సంఘటన స్థలానికి చేరుకొన్న పోలీసులు పోలీసుల జోక్యం తో సద్దుమణిగిన గ్రామస్తులు జనగామ నుండి హుస్నాబాద్ వెళ్ళే ప్రధాన రహదారి బ్రిడ్జి కూలి పోయి మూడు సంవత్సరాలు అవుతుంది అప్పటి నుండి వాహనాలు వెళ్ళాడనికి తాత్కాలకంగా నిర్మాణం చేసిన మట్టి రోడ్ మొన్న రాత్రి కురిసిన వర్షానికి కొట్టుకొని పోయింది. హుస్నాబాద్ వెళ్ళే వాహనాలను గానుగుపహాడ్ గ్రామం మీదుగా పంపియడం వలన బారి వాహనాల రాక తో గ్రామస్తులు చాలా ఇబ్బంది పడుతున్నారని ఇంతకు ముందు కూడా ఈ బ్రిడ్జి నిర్మాణం చేయాలని కలెక్టరేట్ ముందు రిలే నిరహార దీక్షలు కూడా చేశామని, అయినా కూడా అధికారులు పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా అధికారులు పట్టించుకొని బ్రిడ్జి నిర్మాణం చేయపోతే మాత్రం ఊరుకునేది లేదు అని గ్రామస్తులు హెచ్చరించారు

## జనగామ పట్టణంలో సేవా పక్షం పట్టణ కార్యశాల కార్యక్రమాన్ని జూబ్లీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన జనగామ పట్టణ శాఖ ఆధ్వర్యంలో



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ పట్టణంలో సేవా పక్షం పట్టణ కార్యశాల కార్యక్రమాన్ని జూబ్లీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన జనగామ పట్టణ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా వచ్చిన జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి మాట్లాడుతూ ఈనెల 17న నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా మరియు తెలంగాణ విమోచన వేడుకల సందర్భంగా రక్తదాన శిబిరాలు జిల్లా వ్యాప్తంగా బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది రాబోయే 15 రోజుల వరకు వివిధ కార్యక్రమాలు చిత్రలేఖనం వ్యాసరచన పోటీలు మారదాన్ 2కె రన్ పోటీలు మొక్కలు నాటడం స్వచ్ భారత్ మొదలగు కార్యక్రమాలు వచ్చే నెల రెండవ తారీకు వరకు బిజెపి ఆధ్వర్యంలో జరుగుపబడుతాయి ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త ఈ పక్షం రోజులు బిజెపి కార్యక్రమాలలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరడం జరిగింది పట్టణ అధ్యక్షులు బొమ్మ కంటి అనిల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు దేవరాయ ఎల్లయ్య పార్లమెంట్ కోకన్వీనర్ కొంతం శ్రీనివాస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్దోజు జగదీష్, సీనియర్ నాయకులు కీర్తి నర్సయ్య మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్, తోకల హరీష్, పట్టణ ఉపధ్యక్షులు సురోజు హరిప్రసాద్ బింగి రమేష్, దుసరి శీవకృష్ణ, గోధుమల అశోక్,రాఘతర్ సింగ్,క్రాంతి,చందు,మొదలగు కార్యకర్తలు పాలుగొన్నారు.

# చిన్నారుల విద్యకు.. నా భరోసా..

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**

**షాద్ నగర్ నియోజకవర్గంలో 28 అంగన్వాడి భవనాల మంజూరు**

**నేను విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తా**

**అంగన్వాడి నుండి పీజీ వరకు విద్యకు ప్రభుత్వం పెద్దపీట**

**షాద్ నగర్ మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ వెల్లడి**



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్:** షాద్ నగర్ నియోజకవర్గంలో విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, చిన్నారులు చదువుకునే అంగన్వాడీ భవనాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో.. కేశంపేట మాజీ జెడ్పీటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, ఫరుక్ నగర్ మాజీ జెడ్పీటిసి పి వెంకట్రాం రెడ్డి, కేశంపేట మండల పార్టీ అధ్యక్షులు వీరేశం, సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, గోపాల్ తదితరులు సమావేశంలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా 6 మండలాలు రెండు మున్సిపాలిటీలో మొత్తం 28 నూతన అంగన్వాడి భవనాలను ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించానని తెలిపారు. నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో అంగన్వాడీ భవనాలు లేక చిన్నారి విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్యలు తన పర్యటన ద్వారా దృష్టికి రావడంతో స్వయంగా కృషిచేసి ప్రభుత్వంతో తీవ్రంగా ప్రయత్నం చేసి నియోజకవర్గ వ్యాప్తంగా 28 అంగన్వాడి కేంద్రాలను మంజూరు చేయించినట్లు తెలిపారు. గతంలో అనేక అంగన్వాడీలను సందర్శించినప్పుడు అక్కడి పరిస్థితులు చూసి ఎంతో బాధ కలిగిందని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. కొన్ని అంగన్వాడి భవనాలలో ఎలుకలు పందికొక్కులు చేరి విద్యార్థులు కనీసం కూర్చునే పరిస్థితి కూడా లేకపోతే ముందుగా సొంత నిధులతో వాటిని మరమ్మత్తులు చేయించిన దాఖలాలు కూడా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం అంగన్వాడి భవనాల నుండి మొదలుకొని డిగ్రీ పీజీ స్థాయి విద్యాసంస్థలను కూడా అభివృద్ధి చేసే దిశగా ముందుకు సాగుతుందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్యానికే మొదటి ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా విద్యాశాఖను తన వద్ద ఉంచుకున్నారని దీనికి అనుగుణంగానే రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో విద్య కోసం ఏం అడిగినా ప్రభుత్వం చేసేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. నియోజకవర్గంలో అంగన్వాడీ భవనాల మంజూరుకు తాను ప్రతిపాదనలు పంపగానే సంబంధిత పంచాయతీ శాఖ, సిఆర్డిఏ శాఖల వారికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వసతులతో బాలవికాస కేంద్రాలు విరాజిల్లుతాయని అన్నారు.

**షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా..**

షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రెసిడెంట్ నెంబర్ బి/ఈ/ఈజీఎస్/242/24/25 ప్రకారం చౌదరిగూడ మండలం రావిర్యాల, చౌదరిగుడా1, గాలిగూడా 2, లచ్చంపేట, ఫరూక్ నగర్ మండలం మొగలిగిద్ద, చించోడు1, మల్ల బాయి తండా, అన్నారం, కేశంపేట మండలం బైరా?న్పల్లి పరిధిలోని తేట్టకుంట తండా, కాకునూరు, అల్వాల్, బోధునం పల్లి, కొందుర్గు మండల కేంద్రం, చెరుకుపల్లి, వెంకిర్యాల 2, శ్రీరంగాపూర్, అదేవిధంగా కొత్తూరు మండలం మల్లాపూర్ తాండ, సిద్దాపూర్ 2, నందిగామ మండలం శ్రీనివాసులు గుడా, నరసప్పగూడ 2, ధన్సింగ్ తండా, రంగాపూర్ 2 గ్రామాలకు మొత్తం 28 అంగన్వాడి భవనాలు మంజూరైనట్లు తెలిపారు. ఇందులో కొత్తూరు మున్సిపాలిటీలో రెండు, షాద్ నగర్ మున్సిపాలిటీలో ఆరు అంగన్వాడి భవనాలు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో మాజీ జెడ్పీటిసిలు తాండ్ర విశాలా శ్రవణ్ రెడ్డి, పి వెంకట్రాం రెడ్డి, కేశంపేట మండల పార్టీ అధ్యక్షుడు వీరేశం, సీనియర్ నాయకులు సురేష్ రెడ్డి, గోపాల్, శ్రావణ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

# అన్నా.. కాలం మారెను..

**జర్నలిస్టులతో షాద్ నగర్ ఎమ్మెల్యే ముఖాముఖి..**

**పాత్రికేయులు మారారు.. పత్రికా స్వేచ్ఛ వచ్చింది..**

**నాయకుల్లోను మార్పు కనిపిస్తుంది..**

**షాద్ నగర్ పాత్రికేయులతో ఇష్టా గోష్టి ముచ్చట్లు..**



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్:** కాలము మారింది.. తెలంగాణలో పరిస్థితులు మారాయి.. అదేవిధంగా పాత్రికేయుల తీరు కూడా మారింది.. దానికి కారణం మీడియా రంగంలో పాత్రికేయులకు కాంగ్రెస్ హయాంలో స్వేచ్ఛ పెరిగింది.. నాయకుల తీరు కూడా మారింది.. అవినీతి తగ్గింది.. అంతా బాగుంది.. ఇలాగే ఉందాం.. అసెంబ్లీని బాగు చేసుకుందాం.. అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ప్రెస్ మీట్ కు ముందు జర్నలిస్ట్ కెపి, చెక్కల శ్రీశైలం, కస్తూరి రంగన్న, ఎలికట్ట శ్రీశైలం, అప్సర్, శ్రీనివాస్, భాస్కర్, ఇలియాస్ తదితర పాత్రికేయులతో ఆయన పిచ్చాపాటిగా (ఇష్టాగోష్టి) కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎన్నో అంశాలను ఆయన ప్రస్తావించారు. పాత్రికేయులు ఆదర్శంగా ఉండాలని, సమస్యలను స్వేచ్ఛగా వెలుగులోకి తేవాలని సూచించారు. సమస్యలపై వార్తలు రాస్తే తానతో పాటు తమ నాయకులు కార్యకర్తలు వెంటనే స్పందిస్తామని స్పష్టం చేశారు. కథనాలు రాసే జర్నలిస్టు స్థాయి ఏమిటో అతడు రాసే వార్తలను బట్టి తెలిసిపోతుందని ఆయన అభిప్రాయపడ్డారు. నేను మారాను.. నేను అక్రమంగా సంపాదించడం లేదు.. ఎవరు ప్రచారం చేసుకోవాల్సిన అవసరం లేదని, అవతలి వ్యక్తులలో మార్పు వచ్చిందా..? లేదా అనేది జనాలకు స్పష్టంగా తెలిసిపోతుందని ఆయన అన్నారు. గతంలో షాద్ నగర్ మీడియా గురించి ముఖ్యమంత్రి మొదలుకొని మంత్రులు, ఇతర ముఖ్య నాయకులు మాట్లాడేవారని, ప్రస్తుతం అలాంటి పరిస్థితి ఇప్పుడు లేదని అన్నారు. అదేవిధంగా రాజకీయాల్లోనూ గణనీయమైన మార్పు కనిపిస్తుందని ఆయన స్పష్టం చేశారు. నిజాయితీగా ఎవరి పనులు వాళ్ళు చేసుకుంటూ ముందుకు వెళితే ఎవరికీ సమాధానం చెప్పుకోవాల్సిన అవసరం ఉండదని అన్నారు. పాత్రికేయులైన నాయకులైన పనిచేసేది సమాజం కోసమేనని పరస్పర అవగాహనతో కలిసి ముందుకు నడవాలని అన్నారు. ఆయన మాటలు అద్యంతం ఆసక్తికరంగా, ఆకట్టుకునేలా సాగాయి. ఆయన మాటల్లో వేదాంత ధోరణి, ఆధ్యాత్మికత, పరిపక్వత కనిపించింది. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటిసిలు పి వెంకట్రాంరెడ్డి విశాల శ్రావణ్ రెడ్డి శ్రీధర్ రెడ్డి తదితరులు ఉన్నారు..

## వీర తెలంగాణ సాయుధ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులే




**సామాన్యుడి అస్త్రం జనగామ :** సెప్టెంబర్ 17న జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ సెప్టెంబర్ 17న ముఖ్యఅతిథిగా సిపిఎం జాతీయ కార్యదర్శి కామ్రేడ్ ఎమ్ ఏ బేబీ రాక వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని సిపిఎంజిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్, భూక్యా చందు నాయక్ అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంలో సెప్టెంబర్ 17న జరుగు బహిరంగ సభ కరపత్రం ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నడిన పోరాట యోధులను అవమానపర్చే బీజేపీ మతోన్మాద శక్తుల కుట్రాలను ఎండగట్టాలని భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని ప్రజా ఉద్యమాలలోసీపీఎం ముందుకు పోతున్నాదని అన్నారు. నిజాం నిరంకుశ పాలను ఎదిరించి రజాకారులకు ముచ్చెమటలు పట్టించి నీ బాంచన్ కాల్మొక్త దొర అనే బానిసత్వాన్ని ఎదిరించి తిరగబడిన గొప్ప వీరులను కన్నా జిల్లా జనగామ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లో నాలుగు వేలమంది అమరులైనరని10 లక్షల ఎకరాల భూమిని పంచి, 3 వేల గ్రామ స్వరాజ్యాలు ఏర్పాటు చేసిన చరిత్ర కమ్యూనిస్టు లేదని, పేదప్రజలకు పంచిన చరిత్ర ఎర్రజెండాది అన్నారు. ఇంతటి చరిత్రను వక్రీకరిస్తూ బిజెపి హిందువులకు ముస్లింలకు జరిగిన చరిత్ర అంటూ పక్కదారి పట్టిస్తున్నారని సాయుధ పోరాట చరిత్ర గురించి మాట్లాడే అర్హత బీజేపీకి లేదని వారు అన్నారు. కాబట్టి తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను గ్రామ గ్రామాన జరపాలని ఆయన పిలుపునిచ్చారు ఈనెల 17న జనగామలో వీర తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల భారీ బహిరంగ సభ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరగనున్నదని ఈ బహిరంగ సభకు సిపిఎం అఖిలభారత కార్యదర్శి కామ్రేడ్ యంఏ బేబీ హాజరవుతున్నారని ఈ బహిరంగ సభ కు జిల్లా నలుమూలల నుండి వేలాది మంది హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం పందిళ్ళ కళ్యాణి తుంటి దేవదానం నాయకులు పల్లెల్లో శంకర్ దామెర అబ్రహం లింకన్ బండ సౌందర్య పోతుకునూరి కనకాచారి బండ రమాదేవి తదితరులు పాల్గొన్నారు

## జనగామ జిల్లా కేంద్రంలోని హజ్రత్ సయ్యద్ యాకూబ్ షా వలి చిల్లా వద్ద ఉర్సు ఉత్సవాలు ఘనంగా



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డు లో ఉన్నటువంటి హజ్రత్ సయ్యద్ యాకూబ్ షా వలి చిల్లా వద్ద ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన నిర్వాహకులు యాకుబ్ షా వలి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జనగామపట్టణంతో పాటు వివిధ ప్రాంతాల నుండి భక్తులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అనంతరం ఊరేగింపుతో సందల్ కార్యక్రమం నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు

## జనగామ కలెక్టర్ కి మరియు మున్సిపల్ కమిషనర్ గారికి స్థానిక ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ కలెక్టర్ కి మరియు మున్సిపల్ కమిషనర్ కి స్థానిక ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చిటకోడూర్ డ్యాం నీరూ ప్రజలు తాగే విధంగా నీటి శుద్ధిని చేయాలి ప్రజలకి కలుషితమైన నీరు రావడం వల్ల వాళ్లకి చర్మవ్యాధులు మరియు రోగాల బారిన పడుతున్నారు అదేవిధంగా మినరల్ వాటర్ కొనుక్కొని తాగడానికి పేద ప్రజలకి మధ్యతరగతి ప్రజలకి చాలా ఇబ్బందిగా ఉంది ఒక్కొక్క ఇంటి నుంచి పది నుంచి 20 రూపాయలు ఖర్చు అవుతున్నాయి కావున పేద ప్రజలకి మధ్యతరగతి ఇబ్బంది అవుతుంది నీరుని శుద్ధిగా ఇస్తే ప్రజలకి బాగుంటుంది ఇప్పటికైనా ప్రజలు మరియు నాయకులు నీటి శుద్ధిని చిటపటూరు డ్యామ్ నీటి శుద్ధి చేసి ప్రజలకు అందించాలని కోరుతున్నారూ జనగామ అమ్మ ఫౌండేషన్

## చేనేత 75వ వార్షిక 71వ సాధారణ మహాసభ

**చేనేత కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం కమలాపూర్ మార్కెట్ ఏఎంసి డైరెక్టర్ తౌటం ఝాన్సీ రాణి**

**ముఖ్య అతిథిగా హాజరైన కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్**



**సామాన్యుడి అస్త్రం కమలాపూర్:** ఈరోజు హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో చేనేత పారిశ్రామిక సహకార సంఘం 75వ వార్షిక మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ మాట్లాడుతూ, ఈ దేశానికి రైతు మరియు చేనేత కార్మికుడు రెండు కళ్ళలాంటివారని, దేశానికి రైతు ఎంత ముఖ్యమో చేనేత కార్మికుడు కూడా అంతే ముఖ్యమని, చేనేత కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపినారు. ఇందిరమ్మ గృహాలలో, డబుల్ బెడ్ రూమ్ పంపిణీలో నిరుపేద చేనేత కార్మికులకు ప్రాధాన్యత కల్పిస్తామని చేనేత కార్మికులకు ప్రభుత్వం నుండి రావలసిన ఏ సంక్షేమ ఫలాలనైనా అందించడానికి కృషి చేస్తామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో చేనేత మరియు జౌలీ శాఖ మేనేజర్ సామల దామోదర్, తాటిపాముల రాములు చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.కృష్ణయ్య జన్మదిన వేడుకలు



**సామాన్యుడి అస్త్రం ఇల్లంతకుంట:** హుజురాబాద్ నియోజకవర్గంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆర్.కృష్ణయ్య జన్మదిన వేడుకలు నిర్వహించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో స్థానిక డీసీఎంఎస్ కాంప్లెక్స్‌లో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ "బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, బీసీల హక్కుల కోసం అహర్నిశలు పోరాడే బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య శతాయుష్మవై, నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నాం. ఆయన ప్రజా సేవలో ఎల్లప్పుడూ కొనసాగి, మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు సలీం, రమేష్, సురేష్, వెంకటేష్, మహేందర్, రాజు, లింగయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**సామాన్యుడి అస్త్రం జనగామ :** పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలి భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల రెండవ రోజు జిల్లా కేంద్రం లోని పూసల భవనం లో జరిగాయి. శిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసగాని సుమ వున్నారు. తరగతులకు ముఖ్య అతిధి గా ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ 8150 వేల కోట్ల రూపాయలు తక్షణమే విడుదల చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు పూర్తవుతున్న ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రి నియమించకపోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తున్న పరిస్థితి ఉంది అన్నారు. విద్యారంగానికి అధిక నిధులు కేటాయించకుండా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించకుండా ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటుంది తప్పిస్తే విద్యార్థులకు ఎలాంటి న్యాయం చేయలేని దీనాస్థితి లో ఉంది అన్నారు విద్యార్థులు ఇంటర్మీడియట్ పూర్తి చేసుకొని డిగ్రీ లేక ప్రొఫెషనల్ కోర్సుల కోసం టీసీ,బోనఫైడ్ తీసుకోవాలి అంటే ప్రైవేటు కళాశాలలో ఫీజు కడితే తప్ప సర్టిఫికెట్లు ఇవ్వలేని విధంగా మారాయి ఏ క్రమంలో పేద మధ్యతరగతి విద్యార్థులు చదువు కు దూరం అయ్యే పరిస్థితి చాలా ఉంది అన్నారు. ప్రస్తుతం రాష్ట్రం లో ఫిజు రియాంబర్స్మెంట్ బకాయిలు రాక ప్రయివేట్ విద్య సంస్థలు కాలేజీ ల బంద్ కు పిలుపు




నిచ్చాయి. చొల్లెగె బంద్ అయితె విద్యార్థులు తీవ్ర ఇబ్బందుల పడుతారన్నారు. తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేసారు. రెండవ రొజు మొద టీ క్లాస్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి జాతోయోద్యమం చరిత్ర అనే అంశాన్ని బోడించారు. రెండవ క్లాస్ ను ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్ విద్యార్థి ఉద్యమం నిర్మాణం కర్తవ్యాలు అంశాన్ని బోదించరు ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు పొదల లవకుమార్ జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల రమేష్ భూక్యా యాకన్నారాథోడ్ జిల్లా సహాయ కార్యదర్శి బొమ్మిశెట్టీ ఆర్య జిల్లా కమిటీ సభ్యులు మనస స్నేహ మురళి కృష్ణ మనిత రాజ్ నాయకులు కావ్య శృతి ధనవంతి స్పందన నందిని రాకేష్ నిఖిల్ సాయి విద్యార్థులు తదితరులలు పాల్గొన్నారు

# కలసి ఉంటే కలదు సుఖం,, రాజి మార్గమే ఉత్తమం

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ సి. హెచ్ రమేష్ బాబు**

**జయశంకర్ భూపాలపల్లి :** రాజి మార్గాన్ని ఎంచుకొని వివాదాలు లేని జీవితాలను గడపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ సి. హెచ్. రమేష్ బాబు అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాల్లో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తిగారు మాట్లాడుతూ చిన్న చిన్న విషయాల్లో పంతాలకు పోయి గొడవలు పెట్టుకుంటే నష్టమే తప్ప లాభం ఉండదన్నారు. జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని రాజి పడి కేసుల్లో నుండి బయటపడాలని జడ్జి గారు తెలిపారు. సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజ్ మాట్లాడుతూ క్షమా గుణాన్ని కలిగివుండడం గొప్ప విషయం అన్నారు. ప్రతిఒక్కరు సోదరభావంతో మెలగాలని వారు తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసులు పరిష్కారం




అయ్యాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. ఆర్. దిలీప్ కుమార్ నాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, అడిషనల్ ఎస్.పి. నరేష్ కుమార్, జిల్లావైద్య ఆరోగ్య శాఖ అధికారి మధుసూదన్, లేబర్ కమిషనర్ వినోద, గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి వి. శ్రావణ్ రావు, బెంచి మెంబర్లు ఎం. డి. లతీఫ్, అబ్దుల్ కలాం, మంగళపల్లి రాజ్ కుమార్, రావుల రమేష్, కనపర్తి కవిత, మొయినుద్దీన్, సంధ్య, నాగవత్ తిరుమల, పోలీసు అధికారులు పి. కుమార్, ఏ. నరేష్ కుమార్, కర్ణాకర్ రావు, వెంకటేశ్వర్లు బ్యాంకు ప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.'

# సమాచారాన్నివ్వకుండా మానేరు డ్యాం నీటిని విడుదల చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**జయశంకర్ భూపాలపల్లి :** ప్రజలకు, అధికారులకు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే అలుగునూరు లోయర్ మానేరు డ్యాం పది గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదిలి మానేరు తీర ప్రాంత ప్రజలు భయబ్రాంతులకు గురయ్యేలా చేసిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు డిమాండ్ చేశారు. శుక్రవారం మానేరు డ్యాం గేట్లు ఎత్తడంతో ఒక్కసారి వరద ఉధృతి పెరిగింది. ఈ క్రమంలోనే భూపాలపల్లి నియోజకవర్గం టేకుమట్ల మండలం గరిమిళ్లపల్లి - పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామాల మధ్య ఉన్న వాగులో స్థానికులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కొరకు రెవెన్యూ, పోలీసు శాఖల అనుమతితో ఇసుకను ట్రాక్టర్ లలో నింపుకునే క్రమంలో వరదకు ట్రాక్టర్లు కొద్దిదూరం కొట్టుకుపోయాయి. స్థానిక ప్రజలు, టేకుమట్ల పోలీసుల



సహాయంతో వాగులో చిక్కుకున్న నలుగురిని ప్రాణాపాయంతో ఒడ్డుకు చేర్చారు. కాగా, నిజామాబాద్ జిల్లా పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విషయం తెలుసుకుని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, జిల్లా అధికారులతో ఫోన్లో మాట్లాడి అప్రమత్తం చేశారు. ఎమ్మెల్యే నిజామాబాద్ పర్యటన ముగించుకుని నేరుగా రాత్రి 8 గంటల సమయంలో ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాద వివరాలను ఎమ్మెల్యే అక్కడున్న వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఎమ్మెల్యే ఆదేశించారు. వివిధ ప్రసార మాధ్యమాలల్లో సమాచారం ఇవ్వకుండానే లోయర్ మానేరు డ్యాం పది గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదిలిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. కాగా, చాకచక్యంతో వ్యవహరించి వాగులో చిక్కుకున్న నలుగురిని కాపాడిన స్థానికులను, చిట్యాల సీఐ మల్లేష్, టేకుమట్ల ఎస్సై సుధాకర్, సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించారు. ఇటువంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూసుకోవా లని ఆయా శాఖల అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.

# మంథని ప్రాంత అభివృద్ధి మంత్రి శ్రీధర్ బాబుతోనే సాధ్యం

**-ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో పలు అభివృద్ధి పనులు**

**-భూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**మంథని:** మంథని ప్రాంత అభివృద్ధి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తోనే సాధ్యమవుతుందని మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.మంథని మండలం సూరయ్యపల్లి గ్రామంలో సీసీ రోడ్డు మరియు సైడ్ డ్రైనేజీల కోసంఎస్సీ సబ్ ప్లాన్ నుండి పది లక్షల రూపాయలను రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంజూరు చేయించగా శనివారం ఈ పనులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేసి మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని మండల అధ్యక్షులు అయిలి ప్రసాద్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంథని రాకేష్, మాజీ సర్పంచ్ కరుణ కృష్ణ, మాజీ వార్డు సభ్యులు ఎరుకల సురేష్ మాట్లాడుతూగత పది సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి మళ్లించి మన



నియోజకవర్గాన్ని, మన గ్రామాలని అభివృద్ధి జరగకుండా చేసిందని గుర్తు చేశారు.మన ప్రజారాజ్యం ఇందిరాగాంధీ రాజ్యం వచ్చాక ఐటీ,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా మంథని నియోజకవర్గానికి 10 కోట్ల రూపాయలు తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. అభివృద్ధి అంటేనే దుద్దిల కుటుంబం అని వారితోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. పేద ప్రజలకు ఏం అవసరమో చూసి వారికి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారని అన్నారు. అభివృద్ధి మంత్రి శ్రీధర్ బాబు మరియు శ్రీను బాబు ద్వారానే జరుగుతుందని అన్నారు.ఇక్కడున్న కొందరు నాయకులు వాళ్లు ఏం చేయకున్నా కూడా మేము చేసినమని గొప్పగా చెప్పుకోవడమే తప్ప అభివృద్ధిలో వాళ్లు ఏమి చేసింది లేదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రేపాక శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జంజర్ల మల్లేష్, యూత్ అధ్యక్షులు చంద్ర విజయ్, మాజీ సర్పంచ్ ఆకుల కిరణ్, మాజీ ఎంపిటిసి భీముని వెంకటస్వామి, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు ఆర్ల నాగరాజ్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా పెద్దపల్లి జిల్లా చైర్మన్ ఆరెల్లి కిరణ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జంజర్ల రాజు, జంజర్ల గట్టయ్య, కోరవేణి కృష్ణ, ఆర్ల నారాయణ, ఆర్ల జ్ఞాని, బీసీ సెల్ మంథని మండల అధ్యక్షులు ఆయిలీ శ్రీనివాస్, చెరుకు తోట రమేష్, జంజర్ల చిన్న మల్లయ్య, పార్ల లింగయ్య, రావుల నగేష్, ఆర్ల కార్తీక్, జంజర్ల అమరేందర్, నారమళ్ళ రాజకుమార్, కొండ రాజయ్య, ఆరెల్లి వరుణ్ గౌడ్, ఆర్ల మారుతి, బొద్దుల శ్రీనివాస్, తిరుపతి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కార్యవర్గ సమావేశం

**రాష్ట్ర వ్యవసాయ పోరం డైరెక్టర్ గా నియమితులైన ఝాన్సీ రాణి ని శాలువాతో సత్కరించిన పాలకవర్గ సభ్యులు**

**మార్కెట్ పాలకవర్గ భవన నిర్మాణ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాల చర్చ**

**సామాన్యుడి అస్త్రం కమలాపూర్:** ఈరోజు కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించనైనది. ఇట్టి సమావేశంలో మార్కెట్ యార్డులో హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు చోరువతో మంజూరైన .89 లక్షల నిధులతో చేపట్టే మార్కెట్ పాలకవర్గ భవన నిర్మాణము మరియు పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనల కార్యక్రమాలపై చర్చించనైనది. అనంతరం ఇటీవల రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ల ఫోరం డైరెక్టర్ గా నియమితులైన తౌటం ఝాన్సీరాణి రవీందర్ ను పాలకవర్గ సభ్యులు మరియు మార్కెట్ సిబ్బంది శాలువతో సత్కరించనైనది. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్, డైరెక్టర్లు సముద్రాల కృష్ణ, జనగాని శివకృష్ణ, కెత్తె విజయేందర్, మిల్కూరి శ్రీనివాస్, ఆకినపల్లి బిక్షపతి, చకిలం దయాకర్, ఓరుసు తిరుపతి , వంటకాల అనిల్ రెడ్డి ,నెగ్గుల లింగయ్య ,యాకూబ్ పాషా, కిన్నెర కృష్ణమూర్తి, మార్కెట్ కార్యదర్శి జన్ను యాకయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోడేటి బిక్షపతి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు గూడెపు మొగిలయ్య పుల్ల శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు





## ఒక్క బస్తా యూరియా కోసం ఆరు గ్రామాల రైతుల గోస



**సామాన్యుడి అస్త్రం ఇల్లంతకుంట :** ఒక్కో రైతుకి ఒక్కో యూరియా బస్తా మాత్రమే ఇవ్వాలని నిర్ణయంతో, రైతులు ఉదయం 5 గంటలకే ఇల్లంతకుంట మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం వద్ద క్యూ లైన్లలో నిలబడ్డారు. పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డ్ జిరాక్స్ తీసుకుని రైతులు పెద్ద సంఖ్యలో టోకెన్ల కోసం చేరుకున్నారు. ఉదయం 8 గంటలకు గోదాం షట్టర్ తెరిచి టోకెన్లను జారీ చేయగా, కొద్దిసేపట్లోనే టోకెన్లు అయిపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం సిబ్బంది యూరియా బస్తాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గడ్డివాని పల్లెకు 50 బస్తాలు, టేకుర్తికి 80 బస్తాలు, చిన్న కోమటిపల్లికి 100 బస్తాలు, వంతడుపులకు 60 బస్తాలు, శ్రీరాములపల్లికి 130 బస్తాలు, ఇల్లంతకుంట గ్రామానికి 200 బస్తాలు పంపిణీ చేశారు. అయితే ఈ కేటాయింపులు రైతుల అవసరాలకు సరిపోకపోవడంతో “ఒక బస్తా యూరియాకోసం ఇంత కష్టమా?” అంటూ వారు తమ గోస వ్యక్తం చేశారు.

## రేణు హత్య కేసులో నిందితులు అరెస్ట్

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలోని స్వాన్ లేక్ గేటెడ్ కమ్యూనిటీలో రేణు అగర్వాల్‌ను హత్య చేసి పరారైన నిందితులు పోలీసులకు చిక్కారు. మూడు రోజుల గాలింపు తర్వాత వారిని జార్ఖండ్‌లో అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. హత్య చేసిన తర్వాత స్కూటీపై వాళ్లు వెళ్లిన మార్గాలను సీసీ ఫుటేజ్ ద్వారా ట్రాక్ చేసిన పోలీసులు చివరకు విజయం సాధించారు. ఐదు బృందాలుగా గాలించిన పోలీసులు ఓ క్యాబ్ డ్రైవర్ ఇచ్చిన సమాచారంతో అరెస్టు చేశారు. మొత్తం ముగ్గుర్ని అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. కూకట్‌పల్లి స్వాన్ లేక్ గేటెడ్ కమ్యూనిటీలో ఉంటోంది రేణు అగర్వాల్ ఫ్యామిలీ. వారి వద్ద రోషన్ అనే వ్యక్తి చాలా కాలంగా పని చేస్తున్నాడు. అతను ఈ మధ్య కాలంలోనే హర్ష అనేవ్యక్తిని పని పెట్టాడు. వంట పని కోసం అతన్ని తీసుకొచ్చాడు. అగర్వాల్ ఫ్యామిలీ ఫతేనగర్‌లో స్టీలు దుకాణం నిర్వహిస్తోంది. దుకాణానికి రేణు కుమారుడు, భర్త వెళ్లిపోయిన తర్వాత హర్ష, రోషన్ ఇద్దరు దారుణానికి ఒడిగట్టారు. డబ్బుల కోసం రేణును తాళ్లతో కట్టి, చిత్రవధ చేసి చంపేసిన నిందితులు ఇద్దరూ ఆ ఇంట్లోనే స్నానం చేసి బట్టలు మార్చొని ఆమె స్కూటీ తీసుకొని వెళ్లిపోయారు. రైల్వే స్టేషన్, బస్‌స్టాండ్‌కు వెళ్తే పోలీసులకు చిక్కుతామని గ్రహించి క్యాబ్ బుక్ చేసుకొని జార్ఖండ్ వెళ్లిపోయారు. వారి కదలికలను ట్రాక్ చేసిన పోలీసులు క్యాబ్‌లో వెళ్లినట్టు గుర్తించారు. వెంటనే క్యాబ్ డ్రైవర్‌ను పట్టుకొని ప్రశ్నిస్తే వారంతా జార్ఖండ్ వెళ్లినట్టు చెప్పాడు. వెంటనే పోలీసులు విమానంలో జార్ఖండ్ వెళ్లారు. వారిని అదుపులోకి తీసుకున్నారు. రేణును హత్య చేసిన నిందితులతోపాటు వారికి సహకరించిన మరో వ్యక్తిని కూడా అదుపులో తీసుకున్నట్టు తెలుస్తోంది. ఆ వ్యక్తి నిత్యం ఫోన్‌లో టచ్‌లో ఉంటూ ఎప్పుడు ఏం చేయాలో చెప్పినట్టు తెలుస్తోంది. డబ్బులు, నగదు కోసమే రేణను హత్య చేసినట్టు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. చాలా కాలంగా ఆ ఇంట్లో పని చేస్తున్న రోషన్... హర్షను ఎందుకు తీసుకొచ్చాడనే కోణంలో వారిని ప్రశ్నించారు. కేవలం డబ్బులు కొట్టేసేందుకే కొన్ని రోజుల క్రితం వంట మనిషిగా హర్షను వారి ఇంట్లో పనికి కుదర్చాడా అనే అనుమానం వ్యక్తమవుతోంది. హత్య చేయడానికి ముందు వరకు నిందితులు ఇద్దరూ పార్టీ చేసుకున్నట్టు తెలుస్తోంది. స్థానికంగా జరిగిన వినాయక నిమజ్జన కార్యక్రమంలో కూడా పాల్గొన్నట్టు పోలీసులు వీడియోలు సంపాదించారు. అందరితో కలిసి డ్యాన్స్‌లు వేసినట్టు వీడియోల్లో కనిపిస్తోంది.

## డ్వాక్రా సంఘాలకు గుడ్ న్యూస్

**హైదరాబాద్ :** తెలంగాణలో డ్వాక్రా సంఘాలకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఒక్కో సంఘానికి నగదుతోపాటు చీరలు పంపిణీ చేయనుంది. ఇప్పటికే నగదు విడుదల కాగా, ఇప్పుడు చీరల పంపిణీ త్వరలోనే స్టార్ట్ కానుంది. తెలంగాణలో డ్వాక్రా సంఘాలకు రివాల్వింగ్ ఫండ్ నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 4,079 సంఘాలకు ఈ నిధులు అందబోతున్నాయి. ఆరు కోట్ల పది లక్షల రూపాయ లను ప్రభుత్వం ఇస్తోంది. అంటే ఒక్కో సంఘానికి పదిహేను వేల రూపాయలు అందబోతున్నాయి. ఈ నిధులు ఎక్కువగా మహబూబాబాద్‌జిల్లాకు వస్తుంటే అతి తక్కువ మంచిర్యాల జిల్లా అందుకోనుంది. అక్కడ కేవలం మూడు సంఘాలకు మాత్రమే ఈ నిధులు వస్తున్నాయి. దసరా వస్తున్నందున మహిళా సంఘాలకు ఇందిరమ్మ పేరుతో చీరల పంపిణీ చేయనున్నారు. ఈ నెల 23 నుంచి ఈ చీరల పంపిణీ కార్యక్రమం మొదలు కానుంది. ఈ చీరల పంపిణీ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారు. ప్రతి మహిళా సంఘ సభ్యురాలికి ఏటా రెండు చీరలు ఇస్తారు. ఒకటి దసరాకు ఇస్తారు. రెండోది సంక్రాతికి ఇవ్వబోతున్నారు. ఇందిరమ్మ చీరలను సిరిసిల్ల నేత కార్మికులు తయారు చేశారు. ప్రభుత్వం నుంచి వచ్చిన ఆర్డర్ మేరకు ఇప్పటికే యాభై

# రాత్రిపూట ఈ సంకేతాలు కనిపిస్తే.. లివర్‌లో ఫ్యాట్ పెరుగుతున్నట్లు అర్థం



మీరు రాత్రిపూట సరిగ్గా నిద్రపోలేకపోతున్నారా? లేదా కడుపులో అసౌకర్యంగా ఉందా? చాలామంది ఈ సమస్యలను అలసట వల్ల వస్తున్నాయని అనుకుంటారు. కానీ, కొన్నిసార్లు ఈ చిన్న సంకేతాలు మీ లివర్ ఆరోగ్యం గురించి హెచ్చరిస్తాయి. ఫ్యాటీ లివర్ సమస్యను ముందుగానే గుర్తించడం చాలా అవసరం. మనిషి శరీరంలో లివర్ ఒక ముఖ్యమైన భాగం. ఇది శరీరాన్ని శుద్ధి చేయడంలో, శక్తిని నిల్వ చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. కానీ, ఇటీవల కాలంలో మారుతున్న జీవనశైలి వల్ల ఫ్యాటీ లివర్ సమస్య సాధారణమైపోయింది. ఇది ఒక తీవ్రమైన సమస్య. దీనిని నిర్లక్ష్యం చేస్తే లివర్ ఫెయిల్యూర్ కూడా కావచ్చని నిపుణులు చెబుతున్నారు. అందుకే, ఈ సమస్యను సమయానికి గుర్తించడం చాలా ముఖ్యం. ఎపిగాస్ట్రిక్ నొప్పి: ఫ్యాటీ లివర్ ఉన్నవారికి రాత్రిపూట కడుపులో అసౌకర్యం, నొప్పి ఉండవచ్చు. కడుపు పైభాగంలో, కుడివైపు నొప్పి ఉంటే అది ఫ్యాటీ లివర్ సంకేతం కావచ్చు. దీనివల్ల రాత్రిపూట సరిగ్గా నిద్ర పట్టకపోవచ్చు. రాత్రిపూట మీ కడుపు నిండుగా లేదా ఒత్తిడిగా అనిపిస్తే దాన్ని తేలికగా తీసుకోకండి.రాత్రి ఆకలి తగ్గడం: గత కొన్ని రోజులుగా మీ ఆకలిలో మార్పు వస్తే దాన్ని తేలికగా తీసుకోకండి. ముఖ్యంగా రాత్రి భోజనం సమయంలో ఆకలి లేకపోవడం ఫ్యాటీ లివర్ సంకేతం కావచ్చు. ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవారికి తరచుగా ఆకలి తగ్గుతుంది. దీనివల్ల బరువు తగ్గడం, పోషకాహార సమస్యలు రావచ్చు. నిద్రలో సమస్యలు: మీకు కొంతకాలంగా నిద్ర పట్టకపోతే దాన్ని నిర్లక్ష్యం చేయకండి. నిద్రలేమి సమస్య తరచుగా ఫ్యాటీ లివర్‌తో ముడిపడి ఉంటుంది. ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవారు తరచుగా నిద్రలేమితో బాధపడతారు.

## మద్యం తాగేవారిని దోమలు ఎక్కువగా కుడతాయట !



దోమల వల్ల అందరూ ఇబ్బంది పడుతుంటారు. కానీ, కొంతమందిని ఈ దోమలు ఎక్కువగా కుడుతుంటాయి. ఇలా ఎందుకు జరుగుతుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా..? దీని గురించి ఒక ఆసక్తికరమైన సమాచారం వెలుగులోకి వచ్చింది. శాస్త్రవేత్తలు ఇటీవల ఒక అధ్యయనాన్ని నిర్వహించారు. అందులో చాలా ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ పరిశోధన దోమ కాటుకు, బీర్ వినియోగానికి మధ్య ప్రత్యక్ష సంబంధాన్ని వెల్లడించింది. ఇది చాలా మందిని ఆశ్చర్యపరిచింది. దోమలు కొంతమంది వ్యక్తులను ఎందుకు ఎక్కువగా కుడుతుంటాయి. వాళ్ల రక్తం అంటే వాటికి ఎందుకంత ఇష్టమో అర్థం చేసుకోవడానికి శాస్త్రవేత్తలు సంవత్సరాలుగా ప్రయత్నిస్తున్నారు. దీనిని మరింత అన్వేషించడానికి, ఈ బృందం నెదర్లాండ్స్‌లోని ఒక ప్రధాన సంగీత ఉత్సవం అయిన లోలాండ్స్‌లో వేలాది దోమలు, 500 మంది మనుషులతో ఒక ప్రయోగాన్ని నిర్వహించింది. పరిశోధకులు ఉత్సవ స్థలంలో ఒక తాత్కాలిక ప్రయోగశాలను ఏర్పాటు చేశారు. అక్కడ స్వచ్ఛంద సేవకులు వారి ఆహారం, పరిశుభ్రత, ప్రవర్తన గురించి ప్రశ్నలకు సమాధానం ఇవ్వమని అడిగారు. అప్పుడు పాల్గొనేవారిని దోమలు ఉన్న ప్రత్యేక పెట్టెలో చేతులు పెట్టమని కోరారు.. ఆ పెట్టెలో చిన్న రంధ్రాలు ఉన్నాయి. కీటకాలు వాస్తవానికి కుట్టకుండానే మనిషి వాసనను పసిగట్టడానికి వీలు కల్పిస్తాయి. కెమెరాలను ఉపయోగించి ప్రతి చేతిపై ఎన్ని దోమలు వాలాయి, అవి ఎంతసేపు ఉండిపోయాయో బృందం రికార్డ్ చేసింది. ఫలితాలు ఆశ్చర్యకరంగా ఉన్నాయి. బీరు తాగిన వ్యక్తులు దోమలకు 1.35 రెట్లు ఎక్కువ ఆకర్షణీయంగా ఉన్నట్లు కనుగొనబడింది. మునుపటి రాత్రి ఎవరితోనైనా మంచం పంచుకున్న, తక్కువ లేదా సన్‌స్క్రీన్ ఉపయోగించని లేదా క్రమం తప్పకుండా స్నానం చేయని వ్యక్తుల పట్ల దోమలు ఎక్కువగా ఆకర్షితులవుతాయని కూడా అధ్యయనం చూపించింది. పరిశోధకుల అభిప్రాయం ప్రకారం, దోమలు నేరుగా ఆల్కహాల్ వైపు ఆకర్షించబడవు, కానీ బీరు తాగడం వల్ల శరీర దుర్వాసనలో వచ్చే మార్పుల ద్వారా ఆకర్షించబడతాయి. బీరు తాగేవారు తరచుగా భిన్నంగా ప్రవర్తిస్తారని, ఎక్కువగా నృత్యం చేస్తారని, ఎక్కువగా చెమటలు పడతారని, ఇది వారి శరీర సువాసనను మారుస్తుందని ఫెలిక్స్ హెూల్ వివరించారు. ఈ వాసన మార్పు దోమలకు చాలా ఆకర్షణీయంగా కనిపిస్తుంది. ఇంకా విశేషమేమిటంటే, దోమలు 350 అడుగుల (100 మీటర్లకు పైగా) దూరం నుండి కూడా మానవ సువాసనను గుర్తించగలవని అధ్యయనం కనుగొంది. కాబట్టి, ఎవరైనా మద్యం సేవించి ఉంటే మరియు వారి శరీర దుర్వాసన మారితే, వారు చాలా దూరం నుండి దోమలను ఆకర్షించవచ్చు. పరిశోధకుల అభిప్రాయం ప్రకారం.. దోమలు నేరుగా ఆల్కహాల్ వైపు ఆకర్షించబడవు. కానీ, బీరు తాగడం వల్ల శరీర దుర్వాసనలో వచ్చే మార్పుల ద్వారా ఆకర్షించబడతాయి. బీరు తాగేవారు తరచుగా భిన్నంగా ప్రవర్తిస్తారని, ఎక్కువగా డ్యాన్స్ చేస్తారని, ఎక్కువగా చెమటలు పడతారని, ఇది వారి శరీర సువాసనను మారుస్తుందని ఫెలిక్స్ హెూల్ వివరించారు. ఈ వాసన మార్పు దోమలకు చాలా ఆకర్షణీయంగా కనిపిస్తుంది. ఇంకా విశేషమేమిటంటే, దోమలు 350 అడుగుల (100 మీటర్లకు పైగా) దూరం నుండి కూడా మనిషి సువాసనను గుర్తించగలవని అధ్యయనం కనుగొంది. కాబట్టి, ఎవరైనా మద్యం సేవించి ఉంటే, వారి శరీర దుర్వాసన మారితే వారు చాలా దూరం నుండి దోమలను ఆకర్షిస్తారని పరిశోధకులు వివరించారు.

## పచ్చి మిర్చి తింటే ఇన్ని లాభాలా..?



పచ్చి మిరపకాయలలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి.. బరువు తగ్గడం నుండి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడం వరకు పచ్చి మిరపకాయలు చాలా ఉపయోగకరంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. పచ్చి మిరపకాయలు ప్రపంచంలో ఎక్కువగా ఉపయోగించే సుగంధ ద్రవ్యాలలో ఒకటి. పచ్చి మిరపకాయలు ఆహారాన్ని కారంగా, రుచికరంగా చేస్తాయి. ఇది మాత్రమే కాదు, ఈ మిరపకాయలను రోజూ తినడం వల్ల మన ఆరోగ్యానికి కూడా చాలా ప్రయోజనాలు ఉన్నాయి. పచ్చి మిరపకాయలలో విటమిన్-సి, ఎ, ఐరన్ ఉంటాయి. మిరపకాయలో శరీరానికి అవసరమైన భాస్వరం, రాగి వంటి అంశాలు కూడా ఉంటాయి. పచ్చి మిరపకాయలలో క్యాప్సైసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది గుండె జబ్బులను నివారిస్తుంది. క్యాప్సైసిన్ మూలకం మిరపకాయలకు కారంగా కూడా ఉంటుంది. దీనితో పాటు, పచ్చి మిరపకాయలు తినడం జీర్ణక్రియ, కంటి చూపు, రోగనిరోధక శక్తికి ఉపయోగపడుతుంది. పచ్చిమిర్చి చర్మానికి చాలా ప్రయోజనకరంగా పనిచేస్తుంది. మొటిమలు, మచ్చలను తగ్గిస్తుంది. కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి చర్మాన్ని తాజాగా, కాంతివంతంగా ఉంచుతుంది. ఇందులో యాంటీ-ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్ సెల్ డ్యామేజ్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. అంతేకాకుండా, ఇది అకాల వృద్ధాప్య లక్షణాలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. పచ్చిమిర్చి తినడం వల్ల జీవక్రియ వేగవంతం అవుతుంది. ఇది కేలరీలను త్వరగా బర్న్ చేయడంలో సహాయపడుతుంది. కేలరీలను బర్న్ చేయడం బరువు తగ్గించడంలో చాలా సహాయపడుతుంది. పచ్చిమిర్చి కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది గుండె జబ్బులను నివారిస్తుంది . ఇది గుండె, ధమనులను ఆక్సీకరణ నష్టం నుండి రక్షిస్తుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. పచ్చిమిర్చి జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. దీన్ని తినడం వల్ల గ్యాస్ట్రిక్ రసాలు త్వరగా విడుదలవుతాయి. ఇది ఆహారం త్వరగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. పోషకాలను సులభంగా గ్రహించడంలో కూడా సహాయపడుతుంది. పచ్చిమిర్చి తినడం వల్ల ముక్కు మూసుకుపోవడం తగ్గుతుంది. జలుబు లేదా అలెర్జీ వల్ల ముక్కు మూసుకుపోవడం నివారించటంలో పచ్చిమిర్చి చాలా సహాయపడుతుంది.

## బీరకాయ తినమంటే ..



ఆకుకూరలతో పాటు కూరగాయలు ఎల్లప్పుడూ మనకు ప్రయోజనకరంగా పనిచేస్తాయి. అందుకే నిపుణులు సమతుల్య, పోషకమైన ఆహారం తినమని ప్రజలకు సలహా ఇస్తున్నారు. మన ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరమైన కూరగాయలు చాలా ఉన్నాయి. వాటిలో బీరకాయ ఒకటి. ఇది ఫైబర్, విటమిన్ ఎ, విటమిన్ సి, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, సెలీనియం అధికంగా ఉండే తక్కువ కేలరీల కూరగాయ. ఇది ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను అందిస్తుంది. బీరకాయలో కొవ్వు, కొలెస్ట్రాల్ , కేలరీలు తక్కువ మోతాదులో ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారికి బీరకాయ ఎంతో మేలు చేస్తుంది. బీరకాయలో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి బాగా ఉపకరిస్తుంది. శరీరానికి కావాల్సిన విటమిన్లు, మినరల్స్ ఎన్నో బీరకాయల్లో సమృద్ధిగా ఉంటాయి. బీరకాయను తరచూ ఆహారంలో భాగంగా తీసుకోవటం వల్ల మలబద్ధకాన్ని నివారిస్తుంది. సెల్యులోజ్ మలబద్ధకాన్ని నివారించటంలో సహాయపడుతుంది. ఇందులో విటమిన్ సి, జింక్, రిబోఫ్లేవిన్, మెగ్నీషియం, థియామిన్ వంటి ఖనిజాలు అధికంగా ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారికి బీరకాయలు ఎంతో ఉపయోగపడతాయి. ఇన్సులిన్ ఉత్పత్తికి సహాయకారిగా పనిచేయటం వల్ల షుగర్ లెవల్స్‌ను అదుపులో ఉంచుంది. తద్వారా అన్ని అవయవాలు ఆరోగ్యంగా ఉంటాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. కంటి ఆరోగ్యాన్ని రక్షించే బీటా కెరోటిన్ బీరకాయలో సమృద్ధిగా లభిస్తుంది. ఆకలి నియంత్రణలో ఉంచుతుంది. కామెర్ల సమస్యకు బీరకాయను ఆహారంగా తీసుకోవటం వల్ల మేలు కలుగుతుంది. బీరకాయల్లో శరీరానికి కావల్సిన పెప్టైడ్స్, ఆల్కలాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇది లివర్‌ను శుభ్ర పరుస్తాయి. ఇందులో ఉండే ఐరన్ రక్తహీనత సమస్యను నివారిస్తుంది. బీరకాయ తినటం వల్ల శరీరంలో అమ్లత్వాన్ని తగ్గించి.. వేడిని తొలగిస్తుంది. మూత్రవిసర్జన సాఫీగా సాగేలా చేస్తుంది. అల్సర్ల సమస్య ఉన్నవారు బీరకాయను ఆహారంలో భాగం చేసుకోవటం వల్ల సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది. చర్మ సౌందర్యాన్ని మెరుగుపరచటంలోనూ బీరకాయ బెస్ట్ మెడిసిన్‌లా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు.

## కాళ్లలో ఇలా ఉంటే గుండెపోటు ముప్పు ఉన్నట్టే..!



గుండె పోటు వచ్చే ముందు కొన్ని లక్షణాలు కనిపిస్తాయని, వాటిని బట్టి ముందుగానే అప్రమత్తం అవ్వాలని చెబుతున్నారు. ఇలాంటి విషయాల్లో నిర్లక్ష్యం చేస్తే తీవ్రమైన ఇబ్బందులు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా కాళ్లల్లో కనిపించే కొన్ని సింప్టమ్స్ గుండెపోటు ముప్పును గుర్తు చేస్తాయని చెబుతున్నారు. గుండె, మెదడులోని ధమనులు మూసుకుపోవడం వల్ల గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ వస్తుంది. ఇది ఇటీవలి కాలంలో అందరికీ తెలిసిన అంశం. కానీ, కాళ్ళతో సహా శరీరంలోని ఇతర భాగాల ధమనులలో మూసుకుపోవడం వల్ల కూడా గుండె జబ్బులు వస్తాయి. ముఖ్యంగా కాళ్ళ ధమనులలో మూసుకుపోవడం వల్ల గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఉందని వైద్య ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. గుండె పోటు వచ్చే ముందు కొన్ని లక్షణాలు కనిపిస్తాయని, వాటిని బట్టి ముందుగానే అప్రమత్తం అవ్వాలని చెబుతున్నారు. ఇలాంటి విషయాల్లో నిర్లక్ష్యం చేస్తే తీవ్రమైన ఇబ్బందులు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా కాళ్లల్లో కనిపించే కొన్ని సింప్టమ్స్ గుండెపోటు ముప్పును గుర్తు చేస్తాయని చెబుతున్నారు. గుండెపోటును ముందుగా హెచ్చరించే సంకేతాలు.. మొట్ట మొదటిది కాళ్ల వాపులు. ఎక్కువ సేపు కూర్చుని ఉన్నా, నిలబడినా శరీరంలో ఉన్న నీరంతా పాదాలకు చేరుకుంటుంది. ఫలితంగా అక్కడ వాపులు ఎక్కువగా కనబడేందుకు అవకాశం ఉంటుంది. ఎప్పుడైతే గుండె సరైన విధంగా పని చేయదో అప్పుడు పంపింగ్ సరిగ్గా జరగదు. ఫలితంగా శరీరంలో ఉన్న ఫ్లూయిడ్ అంతా చర్మం కిందకు వచ్చి చేరుకుంటుంది. ఇదే క్రమంగా వాపులకు దారి తీస్తుంది. రక్తనాళాల్లో కొలెస్ట్రాల్ పేరుకుపోతే గుండెతో పాటు కాళ్లలో కూడా అడ్డంకులు వస్తాయి. దీనిని పరిధీయ ధమని వ్యాధి అంటారు. నిర్లక్ష్యం చేస్తే గుండెపోటు లేదా స్ట్రోక్ ప్రమాదం ఉంటుంది. నడిచేటప్పుడు కాళ్ల కండరాల్లో నొప్పి వస్తుంది. విశ్రాంతి తీసుకుంటే ఆ నొప్పి తగ్గుతుంది. కాళ్లలో తిమ్మిరి లేదా జలదరింపు అనుభవం కలుగుతుంది. పాదాల రంగు మారి చల్లగా అనిపిస్తాయి. గాయాలు, గీతలు త్వరగా నయం కావు. కాళ్లపై జుట్టు రాలిపోతుంది. చర్మం పొడిగా మెరుస్తూ కనిపిస్తుంది. గోర్లు నెమ్మదిగా పెరిగి, పెళుసుగా మారతాయి. ఈ లక్షణాలు గమనిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం అవసరం. ఈ రకమైన నొప్పి సాధారణంగా దూడలు, తొడలు, తుంటితో సహా శరీరం దిగువ భాగంలో సంభవిస్తుంది. ఈ నొప్పి నడుస్తున్నప్పుడు, మెట్లు ఎక్కేటప్పుడు, వ్యాయామం చేస్తున్నప్పుడు సంభవిస్తుంది. ఇది విశ్రాంతి తీసుకున్నప్పుడు తగ్గుతుంది.

# బిల్లుల కోసం ఎదురుచూపులు!

-మొదటిపేజీ తరువాయి

403 ఇళ్లు మంజూరు అయ్యాయి. కానీ 293 మాత్రమే నిర్మాణంలో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. పైలట్? ప్రాజెక్టుగా ఎంపిక చేసిన సర్వాపూర్ గ్రామంలో 110 మంది లబ్ధిదారుల్లో 18 మంది ఇళ్లు నిర్మించుకోబోమని రాతపూర్వంగా తెలిపినట్లు ఎంపీడీవో స్వాతి తెలిపారు. అయితే ఇప్పటికే కొందరి పేరు మీద ఇందిరమ్మ ఇల్లు మంజూరైనప్పటికీ ఎల్?-3 కింద నమోదు చేయడంతో సాంకేతికంగా ఎన్నో ఆటంకాలు ఏర్పాడుతున్నాయి. దీనికి ఫలితంగా బిల్లుల మంజూరులో జాప్యం జరుగుతోంది. త్వరలో సాంకేతిక సమస్యలను సరి చేసి లబ్ధిదారులందరికీ త్వరితగతిన బిల్లులు మంజూరయ్యేలా ఇంజినీరింగ్? అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో వెల్లడించారు.

"ఇప్పటివరకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి దాదాపు రూ. 4 లక్షలు వెచ్చించాను. కానీ ఇంకా ఒక్క బిల్లు కూడా రాలేదు. ఇంటి నిర్మాణం ప్రస్తుతం సజ్జల వరకు పూర్తయింది. దీని బిల్లుల కోసం అధికారులను అడిగితే వస్తాయంటున్నారు. ఇంటి నిర్మాణ సామగ్రి కొనుగోలుకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాం. దీనికి అధికారులు



స్పందించి, ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తే నిర్మాణం పూర్తి చేసుకుంటాం. కానీ అధికారులు సాంకేతిక కారణాలతో చెల్లింపులు ఆగిపోయినట్లు చెబుతున్నారు. వెంటనే వాటిని సరిచేసి బిల్లులను మంజూరు చేయాలి."

**అధికారుల నిర్లక్ష్యంమే**

ఈ బిల్లులు జాప్యానికి ముఖ్య కారణం కార్యలయాల్లో నెలకొన్న సాంకేతిక లోపాలు అని అధికారులు తెలిపారు. అంతేకాకుండా ఈ పరిస్థితి రావడానికి అధికారుల సరైన పర్యవేక్షణ లేకపోవడం కూడా ఓ కారణమే.నిర్మాణ కార్మికులకు చెల్లించాల్సిన వేతనాలు, సప్లయర్స్?కి ఇవాల్సిన డబ్బులు పెరిగిపోవడంతో అప్పులు చేస్తున్నారు. బిల్లులు జాప్యం అవ్వడం వల్ల ఇంటి నిర్మాణం మధ్యలో ఆగిపోయి, లబ్ధిదారులు అప్పులు పాలవుతున్నారు. ఈ సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం వీటిని సరిదిద్దడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

"ఇంటి నిర్మాణం ప్రస్తుతం స్లాబ్ దశ వరకు పూర్తయింది. సాంకేతిక కారణాలతో బిల్లులు నిలిచిపోయినట్లు అధికారులు చెబుతున్నారు. ఇప్పటి వరకు రూ.లక్ష బిల్లు పొందినప్పటికీ అధికారుల రికార్డుల్లో కనిపించడం లేదు. అయితే ఎల్?-3 విభాగం కింద మాకు ఇల్లున్నట్లు నమోదు చేయడంతో ఈ పరిస్థితి వచ్చిందని చెబుతున్నారు. మా పేర ఇల్లున్నట్లు నమోదైతే ఇందిరమ్మ పథకం కింద రూ.లక్ష బిల్లు ఎలా మంజూరవుతుందో అధికారులకే తెలియాలి. పెండింగ్? బిల్లులు చెల్లిస్తే స్లాబ్? నిర్మాణం చేపడతాం." – షకీలాఖాతూన్, రామన్నపేట

# కక్ష రాజకీయాల్లో తెలంగాణ తీరు వేరు!

తెలంగాణలో ఈ-ఫార్ములా కేసు ఆసక్తికరంగా మారుతోంది. ఈ-ఫార్ములా రేసు సంస్థకు రూ.44 కోట్లు విడుదలకు బాధ్యుడిని తానేనని, అందులో తప్పేమీ లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ కుండబద్దలు కొట్టడం ఒక రకంగా ధైర్యమైన పనే అని చెప్పాలి. అయితే ఈ ఉదంతంలో క్విడ్ ప్రో కో జరిగిందని తెలంగాణ అవినీతి నిరోధక శాఖ చెప్పిన తీరు చూస్తే ఊహాజనిత అంశాలపై ఆధారాపడే ఆ నిర్ణయానికి వచ్చారా? అనిపించకమానదు. ఈ వ్యవహారంలో అసలు తప్పు జరిగిందా లేక కేటీఆర్‌పై పనికట్టుకుని కేసు పెట్టారా? అన్నది పరిశీలించాల్సిన విషయం. కాంగ్రెస్‌కు మద్దతిచ్చే ఒక పత్రిక ఫార్ములా ఈ రేస్ స్కామ్‌లో రూ.600 కోట్ల క్విడ్ ప్రోకో అన్న శీర్షిక పెట్టింది. దానిని చూస్తే అంత భారీ మొత్తం బీఆర్ఎస్‌కు లభించిందా అనిపిస్తుంది. కాని మొత్తం కథనం చూస్తే ఈ మొత్తం వ్యవహారంలో హెచ్ఎండీఏ బోర్డు ఖజానా నుంచి మొత్తం రూ.54.87 కోట్లు దుర్వినియోగం అయ్యాయని, అప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ కథ ఆగిపోయిందని, లేకుంటే రూ.600 కోట్ల స్కామ్ జరిగేదని ఏసీబీ నివేదిక స్పష్టం చేసిందని ఆ పత్రిక రాసింది. కాంగ్రెస్ అధికారంలోకి రాకపోతే ఇది స్కామ్‌అని ఏసీబీ కూడా చెప్పేది కాదన్న సంగతి గుర్తుంచుకోవాలి. ఈ ఫార్ములా రేసులో రూ.600 కోట్లు ఖర్చు చేసేలా అగ్రిమెంట్స్ చేసుకున్నారని, ఇందుకు పలు రూపాలలో ప్రతిఫలం పొందేలా ప్రణాళిక రూపొందించారని ఏసీబీ తెలిపిందట. మొత్తం రూ.600 కోట్లు ఖర్చు చేస్తే, ఆ మొత్తం అంతా బీఆర్ఎస్‌కు ఎలా వెళుతుందో, అది క్విడ్ ప్రోకో ఎలా అవుతుందో అర్థం కాదు. ఈ ఫార్ములా రేస్ ఒక సీజన్ లో నిర్వహిస్తే అయ్యే ఖర్చు ఎంత? అందులో క్విడ్ ప్రోకోకి ఎంత అవకాశం ఉంటుంది అన్నది ఆలోచిస్తే పలు సందేహాలు వస్తాయి. బ్రిటన్‌కు చెందిన ఫార్ములా ఈ ఆపరేషన్స్ , హైదరబాద్‌కు చెందిన గ్రీన్ కో, ఎస్‌నెక్స్ట్ జెన్ అనే సంస్థల మధ్య ఈ రేసు నిర్వహణకు 2022లో త్రైపాక్షిక ఒప్పందం కుదిరింది, 2023 ఫిబ్రవరిలో సీజన్ తొమ్మిదిగా రేసు నిర్వహించారు. ఆ తర్వాత బ్రిటన్ కంపెనీకి, నెక్స్ట్ జెన్ మధ్య విభేధాలు తలెత్తాయి. ఈ ఫార్ములా సంస్థ తనకు రావల్సిన నిధులు రాకపోవడంతో రేసును నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. నెక్స్ట్ జన్ సంస్థకు ఈ రేస్‌లో నష్టం వచ్చిందట. ఆ మీదట ఆ కంపెనీ తదుపరి సీజన్లకు రూ.600 కోట్లు ఖర్చు చేయలేక చేతులెత్తేసింది. దాంతో అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ చొరవ తీసుకుని ఫార్ములా ఈ ఆపరేషన్స్ సంస్థతో మున్సిపల్ శాఖ మరో ఒప్పందం చేసుకుని ఈవెంట్ నిర్వహణకు అన్నీ కలిపి రూ.110 కోట్లు చెల్లించడానికి అంగీకరించారు. ఇంతలో ఎన్నికలు వచ్చాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని ఎన్నికల సంఘం ఆదేశాలు తీసుకోకుండా ఫార్ములా ఈ ఆపరేషన్స్ సంస్థకు 2023 అక్టోబర్ లో హెచ్ఎండీఏ నుంచి కేటీఆర్ రూ.45.71 కోట్ల నిధులు విడుదల చేయించారన్నది అభియోగం. ఆర్థిక శాఖ నుంచి కూడా అనుమతులు తీసుకోలేదన్నది మరో అభియోగం. ఫలితంగా హెచ్ఎండీఏకి రూ.75 కోట్ల నష్టం వచ్చిందని ఏసీబీ వాదన. దీనిని పరిశీలిస్తే కేటీఆర్ తీసుకున్న నిర్ణయాలలో సాంకేతిక లోపాలు ఉన్నట్లు అనిపిస్తుంది. ప్రభుత్వం ఏదైనా నిర్ణయం తీసుకున్నప్పుడు నిర్ధిష్ట నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. ఏ మంత్రి అయినా స్వతంత్రంగా ఇలా చొరవ తీసుకుంటే ఇబ్బందులు వస్తామి, మంత్రిగా కెటిఆర్ ఉద్దేశంలో ఏదైనా



లోపం ఉంటే తప్పే అవుతుంది. కాని ఆయన చెబుతున్న దాని ప్రకారం హైదరాబాద్ ఇమేజీని అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లడానికి ఈ రేస్ ఉపయోగపడుతుంది. అది నిజమా? కాదా? అన్నదానిని ప్రస్తుత ప్రభుత్వం చర్చించిందో లేదో తెలియదు. ఏసీబీ ఆ కోణం జోలికి వెళ్లినట్లు అనిపించదు. కాగా ఈ ఈవెంట్లో బీఆర్ఎస్‌కు భాగస్వామిగా ఉన్న గ్రీన్ కో, దాని అనుబంధ సంస్థల ద్వారా రూ.41 కోట్ల ఎలక్టోరల్ బాండ్లు నిధులు వచ్చాయట.ఆ తర్వాత గ్రీన్ కో, ఈ ఫార్ములా సంస్థలు ఈవెంట్ ప్లాన్ చేశాయన్నది అభియోగంగా ఉందని మీడియా వార్తలు సూచిస్తున్నాయి. ఈ గ్రీన్ కో సంస్థ ఈ ఈవెంట్లో భాగస్వాములుగా ఉన్న ఇతర కంపెనీలతో తమ ఉత్పత్తుల మార్కెటింగ్ ఒప్పందాలు చేసుకుందట. గ్రీన్ కో కంపెనీ బీఆర్ఎస్ కు నిధులు ఇవ్వడం ఎలా తప్పు అవుతుంది? ఆ మాటకు వస్తే బీజేపీ, కాంగ్రెస్ లకు అనేక కంపెనీలు విరాళాలు ఎలక్టోరల్ బాండ్ల రూపంలో ఇచ్చాయి. వాటికే పలు ఇతర రాజకీయ పార్టీలకు అదే విధంగా నిధులు అందాయి. ఆ కంపెనీలు ప్రభుత్వంలో కాంట్రాక్టులు పొందుతుంటాయి. ఈ బాండ్లు ఇవ్వకపోయినా కాంట్రాక్టులు చేస్తుంటాయి. . అందులో క్విడ్ ప్రోకో ఉందని ఆరోపిస్తే దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు వచ్చిన ఎలక్టోరల్ బాండ్లు, ఆయా కంపెనీలతో ఉన్న సంబంధాలపై విచారణ చేయించాలి. అందుకు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దమా? పైగా ఎలక్టోరల్ బాండ్స్‌కు, ఈ కేసుకు లింక్ పెట్టిన తీరు కూడా అంత సమర్థనీయంగా లేదు. గ్రీన్ కోకి గత బీఆర్ఎస్ ప్రభుత్వం నుంచి ఏమైనా భారీ రాయితీ నిబంధనలకు విరుద్దంగా వచ్చిందా అన్నది ఎక్కడా చెప్పినట్లు లేదు. పైగా వారు కూడా ఇందులో ఎంతోకొంత మొత్తం ఖర్చు చేయాల్సి ఉంటుంది కదా! కేటీఆర్ సహా పదిమందిపై ఏసీబీ కేసులు పెట్టింది. దీనిపై కేటీఆర్ స్పందిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం నుంచి పంపిన రూ.45.71 కోట్ల నిధులు ఫార్ములా ఈ ఆపరేషన్స్ సంస్థకు చేరాయని, ఇందులో అవినీతి ఎక్కడ ఉందని ప్రశ్నించారు. ఎవరూ కోరకపోయినా, ఇందులో అవినీతి ఉందా? లేదా? అన్నదానిపై తాను లై డిటెక్టర్ టెస్ట్ కు సిద్దమని అని సవాల్ విసిరారు. అలాగే రేవంత్ కూడా సిద్దం అవుతారా అని ప్రశ్నించారు. రేవంత్ గతంలో ఓటుకు నోటు కేసులో నిందితుడుగా ఉన్న నేపథ్యంలో ఆయనకు ఈ సవాల్ చేశారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో దొరికావా? లేదా? అని ఆయన అడిగారు. రేవంత్ పై అప్పట్లో కేసు పెట్టినందున ఏదో రకంగా తనపై ఏసీబీతో కేసు పెట్టించారన్నది కేటీఆర్ అభిప్రాయం.. తానే నిధులు విడుదల చేయించానని, హైదరాబాద్ ప్రతిష్ట కోసమే చేశానని కేటీఆర్ చెబుతున్నారు. ఒక రాజకీయ నేత ఇలా ధైర్యంగా తానే నిధులు మంజూరు చేశానని చెప్పడం అరుదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రేస్‌ను కొనసాగించకపోవడం వల్ల హైదరాబాద్‌కు ఈ రంగంలో వచ్చే అవకాశం ఉన్న వందల కోట్ల పెట్టుబడులు ఆగిపోయాయని ఆయన అంటున్నారు. ఈ కోణంలో ప్రభుత్వం జవాబు ఇవ్వడం లేదు. ఈ మొత్తం వ్యవహారంలో ఒక పరిణామం ఏమిటంటే కేటీఆర్‌ను, ఆనాటి మున్సిపల్ శాఖ కార్యదర్శిని ,ఇతర అధికారులను ఏసీబీ విచారించినా, ఎవరిని అరెస్టు చేయలేదు. అంతేకాక ప్రభుత్వం అనుమతి వచ్చిన వెంటనే కోర్టులో ఏసీబీ ఛార్జిషీట్ దాఖలు చేస్తుందని వార్తలు సూచిస్తున్నాయి. ఇది ఒకరకంగా మంచిదే. ఏదో కేసు పెట్టి ప్రతిపక్ష రాజకీయ పార్టీకి చెందిన వారిని, కొందరు అధికారులను ఇష్టం వచ్చినట్లు అరెస్టు చేయడం కన్నా, విచారణ తర్వాత కోర్టులో నేరుగా ఛార్జిషీట్ వేయడం సరైన చర్య. ఈ వార్తలను బట్టి కేటీఆర్‌ను, ఇతరులను అరెస్టు చేయకపోవచ్చన్న అభిప్రాయం కలుగుతుంది.ఇందులో కొత్తగా సాక్ష్యాలు పోయేవి కాని, సాక్షులను ప్రభావితం చేసేది కాని ఏమీ ఉండదు. నిధుల మంజూరుకు తానే బాధ్యుడనని కేటీఆర్ ఇప్పటికే చెప్పినందున, అందులోని ఉద్దేశాలపైనే దర్యాప్తు జరిపి ఈ క్విడ్ ప్రోకో అనో, ఎలక్టోరల్ బాండ్లు అనో కేసు పెట్టినట్లు అనిపిస్తుంది. ఏపీలో ఇప్పుడు జరుగుతున్న కక్ష రాజకీయాలు చూస్తున్నవారికి, తెలంగాణలో కూడా కొంతమేర అలాగే సాగుతున్నాయన్న విమర్శకు తక్కువ అవకాశం ఇచ్చారనుకోవాలి. ప్రభుత్వం ఈ కేసు ముందుకు వెళ్లడానికి అనుమతి ఇస్తుందా? దీనికి గవర్నర్ పర్మిషన్ కూడా తీసుకుంటారా? అన్నది చూడాలి. ప్రభుత్వం నేరుగా అనుమతి ఇచ్చినా కోర్టులో ఇది ఇప్పటికిప్పుడు తేలుతుందని అనుకోజాలం. ఒక వేళ కోర్టులో ఇందులో తప్పు జరిగిందని తేలితే కేటీఆర్‌కు రాజకీయంగా కొంత నష్టం జరుగుతుంది.కేసు కొట్టివేసే పరిస్థితి వస్తే రేవంత్ ప్రభుత్వం కావాలని ఈ కేసు పెట్టిందన్న అభిప్రాయం ఏర్పడుతుంది. ఏదిఏమైనా ఈ వ్యవహారంలో సాంకేతికంగా కొన్ని తప్పులు జరిగి ఉండవచ్చు కాని అవినీతి రుజువు చేయడం అంత తేలికైన పనికాకపోవచ్చు.

# ఆర్టీసీ అప్ డేట్

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. స్మార్ట్ కార్డులను ఇవ్వాలని ప్రాధమికంగా నిర్ణయించింది. తెలంగాణ ఆర్టీసీ టికెటింగ్ మరియు బస్ పాస్ వ్యవస్థను ఆధునీకరించడానికి సిద్ధమవుతోంది. ఇందుకోసం ప్రయాణాలకు స్మార్ట్ కార్డులు ప్రవేశపెట్టనుంది. మొదట ఈ సౌకర్యాన్ని విద్యార్థుల బస్ పాస్‌లతో ప్రారంభించి, తరువాత మహిళల కోసం అమలు చేస్తున్న 'మహాలక్ష్మి' ఉచిత బస్సు ప్రయాణ పథకం లబ్ధిదారులకు విస్తరించనున్నట్లు అధికారిక వర్గాలువెల్లడించాయి. టీజీఆర్టీసీ అధికారులు ఇచ్చిన సమాచారం ప్రకారం, బస్ పాస్‌లు పొందడం, రెన్యువల్ చేయడం మరింత సులభం కావడంతో పాటు, సంస్థ డిజిటల్ టెక్నాలజీకి అనుగుణంగా ముందడుగు వేయనుంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షలకుపైగా విద్యార్థి బస్ పాస్‌లు ప్రస్తుతం ఉన్నాయి. ఇప్పటివరకు విద్యార్థులు రెన్యువల్ కోసం ప్రత్యేక కౌంటర్లకు వెళ్లాల్సి వచ్చింది. ప్రతిపాదిత స్మార్ట్ కార్డు వ్యవస్థ అమలులోకి వస్తే, వీటిని డిజిటల్‌గా రీఛార్జ్ చేసుకోవచ్చు. ఇకపోతే, పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లో అమలులో ఉన్న స్మార్ట్ కార్డు మోడళ్లను



ఆర్టీసీ అధికారులు పరిశీలిస్తున్నారు. ఇప్పటికే బెంగళూరు, ముంబై, లక్నో వంటి మహానగరాల్లో ఈ సౌకర్యం అందుబాటులో ఉందని తెలుసుకున్న టీజీఎస్ ఆర్టీసీ అధికారులు రాష్ట్రంలోనూ స్మార్ట్ కార్డులను ప్రవేశపెట్టాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఇతర రాష్ట్రాల్లో ఉన్న పద్ధతిని, అక్కడ స్మార్ట్ కార్డులు మంజూరు చేసే విధానాన్ని అధ్యయనం చేయనుంది. . ఎప్పటి నుంచి అంటే? అధ్యయనం చేసిన తర్వాత... ఆ యా రాష్ట్రంలో సమగ్ర అధ్యయనం ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న ఉత్తమ పద్ధతులను గుర్తించి, తెలంగాణలో ప్రయాణికులకు అనుకూలంగా అమలు చేయాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం రాబోయే నెలల్లో దశలవారీగా ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. ప్రస్తుతం మహాలక్ష్మి పథకం కింద ఉచితంగా ప్రయాణించడానికి మహిళలు తమ ఆధార్ కార్డులు చూపించాల్సి వస్తోంది. స్మార్ట్ కార్డులు ప్రవేశిస్తే ఈ ధృవీకరణ అవసరం ఉండదు. దీంతో ప్రతిరోజూ ఆర్టీసీ బస్సులు వినియోగించే లక్షలాది మహిళలకు మరింత సౌలభ్యం కలుగుతుందని భావిస్తున్నారు. ఇతర రాష్ట్రాల నమూనాలను పూర్తిగా అధ్యయనం చేసిన తర్వాతే స్మార్ట్ కార్డుల రూపకల్పన పై టీజీ ఆర్టీసీ తుది నిర్ణయం తీసుకోనుంది

## రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకుంది కేసీఆర్ కుటుంబమే

-మొదటిపేజీ తరువాయి

మీడియాతో మాట్లాడారు.. కేటీఆర్ మీ రాజకీయ శకం ముగిసిందని మహేష్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ మోక్షం కోసం కేటీఆర్ రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని ఆరోపించారు. కేటీఆర్, హరీష్ రావులు పార్టీని బీజేపీలో విలీనం చేయడానికి చూశారని కవిత చెప్పారని గుర్తు చేశారు. మానసికంగా బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో విలీనం అయిందని స్పష్టం చేశారు. సీబీఐ విచారణ నుంచి తప్పించుకోవాలని మోదీ కాళ్ళు మొక్కి బయటపడాలని చూస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల గురించి రాహుల్ గాంధీ ఎందుకు మాట్లాడుతారని ప్రశ్నించారు. కేటీఆర్ ,హరీష్ రావు మోదీ దగ్గర మోకరిల్లడానికి, మళ్ళీ మోదీని కలువాలని చూసేది వాస్తవం కాదా..? అని నిలదీశారు. కేసీఆర్ పది ఏండ్లు పాలించి వందేండ్లకు సరిపడా దోచుకున్నారని విమర్శించారు. ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు.. స్పీకర్, ఎమ్మెల్యేల మధ్య నడుస్తున్న వ్యవహారమని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు చెప్పిన దాన్ని స్పీకర్ ప్రామాణికంగా తీసుకుంటారని తెలిపారు. తెలంగాణ వాది సుదర్శన్ రెడ్డి ఇండియా కూటమి నుంచి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా పోటీ చేస్తే సిగ్గు లేకుండా బీఆర్ఎస్ మద్దతు ఇవ్వలేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. దేశం ప్రధాని మోదీ, రాహుల్ గాంధీగా విడిపోయిందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ దేశ భవిష్యత్తును, రాజ్యాంగాన్ని కాపాడాలని తపన పడుతున్నారని పేర్కొన్నారు. మోదీ ఓట్ చోరీ చేసి మూడో సారి అధికారంలోకి ఎలా వచ్చారో.. ఆధారాలతో సహా రాహుల్ గాంధీ బయటపెట్టారని తెలిపారు. ఓట్ చోరీ చేసి మోదీ దొరికిపోయారని ఆరోపించారు.

సీబీఐ, ఈడీల మీద నమ్మకం లేదని రాహుల్ గాంధీ చెప్పారని మహేష్ కుమార్ గౌడ్ గుర్తు చేశారు. రాహుల్ గాంధీతో తాను కూడా ఏకీభవిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అందుకే కేటీఆర్ లాంటి వాళ్ళతో మోదీ మాట్లాడిస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పజెప్పితే 48 గంటల్లో తెలుస్తామన్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. దేశాన్ని విచ్ఛిన్నం చేసి, రాజ్యాంగం మార్చి మనువాద రాజాకీయం చేయాలనుకున్న బీజేపీతో బీఆర్ఎస్ కుట్రలు చేస్తుందని విమర్శించారు. ఫార్ములా ఈ కార్ రేసులో కేటీఆర్ అడ్డంగా దొరికిపోయిన దొంగ అని పేర్కొన్నారు. కేటీఆర్ ఖచ్చితంగా లోపలికి వెళ్తారని మహేష్ కుమార్ గౌడ్ తేల్చి చెప్పారు.

## ఫార్ములా ఈ-రేసు కేసులో కీలక పరిణామం

**హైదరాబాద్:** తెలంగాణలో ఫార్ములా ఈ-రేసు కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏసీబీ ఇప్పటికే సమగ్రంగా నివేదికను రెడీ చేసింది. ఇక, తాజాగా ఆ రిపోర్టు తాజాగా విజిలెన్స్ కమిషన్ వద్దకు చేరింది. దీంతో, ఈ కేసులో ఏం జరుగుతుందా? అనే సస్పెన్స్ నెలకొంది. వివరాల ప్రకారం.. ఫార్ములా ఈ-రేసు కేసులో ఏసీబీ నివేదిక విజిలెన్స్ కమిషన్ వద్దకు చేరింది. కాగా, మరో రెండు రోజుల్లో ఫైల్‌పై విజిలెన్స్ తుది నిర్ణయం తీసుకోనుంది. అనంతరం, ప్రభుత్వానికి ఫార్ములా ఈ-రేసు కేసు తుది నివేదికను అందజేయనుంది. ఒకవేళ, అక్కడ ఆమోదం వచ్చిన వెంటనే నిందితులపై చార్జిషీటు దాఖలు చేసేందుకు తిరిగి నివేదిక ఏసీబీకి చేరనుంది. ఇక, ఫార్ములా ఈ-రేసు కేసులో ఏ1గా ఉన్న మాజీ మంత్రి కేటీఆర్, ఏ2గా సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ మాజీ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలతో పాటు మరో ఇద్దరు ఏ4, ఏ5 నిందితులుగా ఉన్న విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా.. ఫార్ములా ఈ-కారు రేసులో ఇప్పటికే మాజీ మంత్రి కేటీఆర్‌ను రెండు సార్లు, ఐఏఎస్ అధికారి అరవింద్‌ను మూడు సార్లు ఏసీబీ ప్రశ్నించింది.

## న్యాయంగా రావాల్సిన నీటివాటాను సాధిస్తాం

-మొదటిపేజీ తరువాయి

సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌తో పాటు, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. 811 టీఎంసీల కృష్ణా జలాల్లో రాష్ట్రానికి 71శాతం డిమాండ్ చేస్తున్నామన్నారు. న్యాయంగా రావాల్సిన నీటివాటాను సాధిస్తామని తెలిపారు. ట్రైబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపిస్తామని చెప్పారు. తాగు, సాగునీటితో సహా పరిశ్రమలకు నీటి వినియోగానికి చర్యలు తీసుకుంటామన్నారు. ట్రైబ్యునల్ విచారణ సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీకి వచ్చి సమీక్షిస్తారని తెలిపారు.

**గత పాలకుల నిర్లక్ష్యమే కారణం..**

తెలంగాణలో నిర్మిస్తున్న ప్రాజెక్టులకు 65 శాతం మేర నీటి కేటాయింపులు ఉండాల్సిందేనని అన్నారు. పెరుగుతున్న అవసరాలకు తగ్గట్లుగా నీటి కేటాయింపులు ఉండాలని అందుకు అనుగుణంగా తాజా సమాచారాన్ని ట్రైబ్యునల్ కు సమర్పించామన్న ఉత్తమ్... ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ అవకాశాన్ని జారవిడుచుకోబోమని పునరుద్ఘాటించారు. జూన్, జూలై మాసాల్లో 80 టీఎంసీల నీటిని అందుబాటులో ఉంచడంతో పాటు ఆపరేషన్ ప్రోటోకాల్ అనుసరించి నీటిని వినియోగించుకునే స్వేచ్ఛ తెలంగాణకు ఉండేలా ట్రైబ్యునల్ ముందు ఉంచుతామని తెలిపారు. ఏపీ అక్రమంగా వినియోగిస్తున్న 291 టీఎంసీల నీటి ఉదంతం వెలుగులోకి వచ్చినందున... ఆ నీటిని పునర్విభజన చేయాల్సిందేనని మంత్రి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాజెక్టులకు ఏపీ అడ్డుపడుతోందని... రాష్ట్ర హక్కులను కూడా ట్రైబ్యునల్ ఎదుట జరిగే వాదనల్లో వినిపిస్తామని చెప్పారు. ప్రతిపాదిత ప్రాజెక్టుల అంశాలతో కూడిన ప్రత్యేక జీఓను విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని తెలిపారు. ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడం వల్లే కృష్ణా జలాలను తెలంగాణ వినియోగించుకోలేక పోయిందని భారత రాష్ట్ర సమితి నేతలపై ఉత్తమ్ మండిపడ్డారు. గత పాలకుల ఉదాసీనత కారణంగా ఏపీ అక్రమంగా నీటిని తరలించుకుపోయి ప్రయోజనం పొందిందని విమర్శించారు.

## గ్రూప్ 1 పోస్టుల వ్యవహారం.. అప్పీల్‌కు వెళ్లాలనుకోవడం సిగ్గుచేటు

-మొదటిపేజీ తరువాయి



అప్పీల్‌కు వెళ్లాలనుకోవడం సరికాదని చెప్పారు. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశారని ఆరోపించారు. నిరుద్యోగుల తరఫున తమ పార్టీ పోరాటం చేస్తుందని చెప్పారు. అసెంబ్లీలో నిలదీసి న్యాయం జరిగేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.

## కృష్ణా జలాల్లో న్యాయమైన వాటాను సాధించి తీరాలి

-మొదటిపేజీ తరువాయి

జరగనున్న నేపథ్యంలో, ట్రైబ్యునల్ ముందు వినిపించాల్సిన వాదనలపై నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కృష్ణా జలాల్లో తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటాను సాధించేందుకు గట్టిగా పట్టుబట్టాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు అవసరమైన బలమైన వాదనలను వినిపించాలని ఆయన అన్నారు. కృష్ణా నదిపై చేపట్టిన ప్రాజెక్టుల వివరాలన్నింటినీ ట్రైబ్యునల్ ముందుంచాలని ఆదేశించారు. గతంలో సరైన శ్రద్ధ కనబరచకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని ఆయన అన్నారు. కృష్ణా జలాల్లో వాటా సాధించడంలో కేసీఆర్ విఫలమయ్యారని, నీటి వాటాల విషయంలో ఆయన తెలంగాణకు ద్రోహం చేశారని విమర్శించారు. పాలమూరు, దిండి వంటి అనేక ప్రాజెక్టులను పెండింగ్‌లో ఉంచారని ఆరోపించారు.

# ఐజ్వాల్‌కు చారిత్రక దినం



**ఢిల్లీ:** మిజోరాం లోని ఐజ్వాల్ లో తొమ్మిది వేల కోట్ల రూపాయలతో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐజ్వాల్ కు నేడు చారిత్రక దినం అని, రైల్వే మ్యాప్‌లో మిజోరాంలోని ఐజ్వాల్ కు స్థానం దొరికిందన్నారు. ఈశాన్య రాష్ట్రాలు భారత గ్రోత్ ఇంజన్లు అని మోదీ అభివర్ణించారు. ఈశాన్య రాష్ట్రాల ఆర్థిక కారిడార్ లో మిజోరం కీలక పాత్ర పోషిస్తున్నదన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ భారతదేశానిదేనని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈశాన్య ప్రాంతంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా, ప్రధాని మోదీ శనివారం ఉదయం ఐజ్వాల్ చేరుకున్నారు. అయితే భారీ వర్షం కారణంగా లెంగ్‌పుయ్ విమానాశ్రయం నుండి హెలికాప్టర్ ద్వారా ఐజ్వాల్‌లోని లమ్మువల్ గ్రౌండ్‌కు చేరుకోలేకపోయారు. తొలుత ప్రధాని మోదీ
సైరంగ్–ఆనంద్ విహార్ (ఢిల్లీ) రాజధాని ఎక్స్‌ప్రెస్ (వారానికి ఒకసారి), కోల్‌కతా–సైరాంగ్–కోల్‌కతా ఎక్స్‌ప్రెస్ (వారానికి ఒకసారి), గౌహతి–సైరాంగ్–గువహతి ఎక్స్‌ప్రెస్ (రోజువారీ) మూడు రైళ్లకు ఆయన పచ్చజెండా ఊపి ప్రారంభించారు. వర్చువల్‌గా ప్రసంగించిన ప్రధాని మోదీ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమం అయినా, జాతి నిర్మాణం అయినా, మిజోరాం ప్రజలు ఎల్లప్పుడూ సహకరించడంలో ముందున్నారన్నారు. త్యాగం సేవ, ధైర్యం, కరుణ ఈ విలువలు మిజో సమాజానికి కేంద్రంగా నిలిచివున్నయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ రోజు, మిజోరం భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. ఇది దేశానికి.. ముఖ్యంగా మిజోరం ప్రజలకు ఒక చారిత్రాత్మక రోజు. నేటి నుండి, ఐజ్వాల్ భారతదేశ రైల్వే పటంలో ఉంటుంది. కొన్నేళ్ల క్రితం, ఐజ్వాల్ రైల్వే లైన్‌కు పునాది వేసే అవకాశం తనకు లభించిందని ఈ రోజు దానిని దేశ ప్రజలకు గర్వంగా అంకితం చేస్తున్నానని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మా ఇంజనీర్ల నైపుణ్యాలు, మా కార్మికుల స్ఫూర్తి దీనిని సాధ్యం చేశాయని ప్రధాని వారిని కొనియాడారు. ఈ కొత్త రైలు నెట్‌వర్క్ ప్రారంభమైన తర్వాత, మిజోరాంలోని రైతులు, వ్యాపారులు దేశవ్యాప్తంగా మరిన్ని మార్కెట్‌లను చేరుకోగలవని, విద్య ఆరోగ్య సంరక్షణ కోసం మరిన్ని ఎంపికలను పొందగలరన్నారు. ఈ నూతన రైల్వే లైను పర్యాటకం, రవాణా, ఆతిథ్య రంగాలలో మరిన్ని ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని ఆయన అన్నారు.

### మణిపూర్ సభలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు.. కాంగ్రెస్ సెటైర్లు

తెగల మధ్య ఘర్షణలు.. తదనంతరం చెలరేగిన హింసతో చీకట్లో ఉండిపోయిన మణిపూర్‌ని ఇప్పుడు శాంతి–అభివృద్ధి అనే కొత్త ఉదయం తడుతోందని దేశ ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రాష్ట్రపతి పాలనలో ఉన్న ఆ రాష్ట్రంలో శనివారం ఆయన పర్యటించారు. వేల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థానం చేసిన అనంతరం.. చురాచంద్‌పూర్ పీస్ గ్రౌండ్ వేదికగా మోదీ ప్రసంగించారు. మణిపూర్ ఆశల భూమి. గతంలో హింస అనే చీకటి ఈ అందమైన ప్రాంతాన్ని కమ్మేసింది. కానీ ఇప్పుడు నమ్మకం, శాంతి, అభివృద్ధి అనే కొత్త వేకువ రాబోతోంది. హింసతో ఎవరికీ లాభం ఉండదు. మీ పిల్లల భవిష్యత్తు కోసం శాంతిని ఎంచుకోండి. శాంతి ద్వారా మాత్రమే అభివృద్ధి సాధ్యమవుతుందని గుర్తించండి.. ఇవాళ ఇంఫాల్‌లో కొత్త విమానాశ్రయం, జిరిబాం–ఇంఫాల్ రైల్వే ప్రాజెక్టు, మెడికల్ కాలేజీలు, మహిళా హాస్టళ్లు, ఐటీ పార్కులు వంటి వేల కోట్ల రూపాయాల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించాం. మణిపూర్‌లో 60,000 పక్కా ఇళ్లు నిర్మించాం. 3.5 లక్షల ఇళ్లకు త్రాగునీటి సరఫరా అందిస్తున్నాం. మణిపూర్ అంతటా పక్కా ఇళ్లు నిర్మించాలన్నది మా అభిమతం. కేంద్ర ప్రభుత్వం ఎప్పుడూ మణిపూర్ ప్రజలతోనే ఉంటుంది. గతంలో ఢిల్లీ నుంచి నిర్ణయాలు మణిపూర్‌కు రావడానికి నెలలు, సంవత్సరాలు పట్టేవి. ఓటు బ్యాంకు రాజకీయాలు ఈశాన్య భారతాన్ని ఇబ్బంది పెట్టాయి. కానీ గత 11 ఏళ్లుగా.. ఇక్కడి ఎన్నో సంక్షోభాలు పరిష్కారానికి నోచుకున్నాయి. ఇప్పుడున్న ప్రభుత్వంతో నిర్ణయాలు అమలు కావడానికి ఎంతో సమయం పట్టదు. మీరు కలలు కనండి. మేము వాటిని నెరవేర్చేందుకు కృషి చేస్తాం. భారత్ త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించబోతోంది. అభివృద్ధిలో మణిపూర్ దేశంతో పాటు ముందుకు సాగుతుంది" అని అన్నారాయన. మోదీ ఇవాళ రూ.8,500 కోట్ల విలువ చేసే అభివృద్ధి పనులకు మణిపూర్‌లో శంకుస్థాపన చేశారు. ఇంఫాల్‌కు కొత్త ఎయిర్‌పోర్ట్, కొత్త హైవేలు, రైలు–రోడ్డు మార్గం అనుసంధానం, జిరిబమ్ ఇంఫాల్ మధ్య రైల్వే ప్రాజెక్టు, మెడికల్ కాలేజీలు ఉన్నాయి. ఈ కార్యక్రమం కంటే ముందు.. చురాచంద్‌పూర్‌లో హింసాత్మక ఘటనల కారణంగా నిరాశ్రయులైన వారిని కలిసి ప్రధాని మోదీ మాట్లాడారు. ఆ సమయంలో వాళ్లకు ఆయన ధైర్యం చెప్పినట్లు తెలుస్తోంది. రిజర్వేషన్లు, హక్కుల విషయంలో మైతేయి, కుకీ తెగల మధ్య 2023 మే నెలలో ఘర్షణలు మొదలై.. ఆ అల్లర్లలో హింస ప్రజ్వరిల్లింది. ఆ ఘర్షణల్లో 250 మంది దాకా మరణించారు. వేలాది మంది(60 వేల మందికిపైనే) నిరాశ్రయులయ్యారు. అప్పటి నుంచి అక్కడ ఇంటర్నెట్ సేవలపై ఆంక్షల కారణంగా.. బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ఈ నేపథ్యంతో.. వేల మంది ఇంకా తమ ఇళ్లకు చేరకుండా క్యాంపుల్లోనే బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ఈ క్రమంలోనే బీరెన్ సింగ్ ఈ ఏడాది ఫిబ్రవరిలో తన సీఎం పదవికి రాజీనామా చేశారు. అప్పటి నుంచి అక్కడ రాష్ట్రపతి పాలన కొనసాగుతోంది. ఇదిలా ఉంటే.. గతంలో.. మోదీ 2014లో ప్రధాని అయిన తర్వాత 2018లో ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్‌ను తొలిసారి సందర్శించారు. ఆ సమయంలో ఇంఫాల్ నగరంలో జరిగిన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే, 2022లో కూడా ఆయన మణిపూర్‌కు వర్చువల్ రూపంలో అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభం కోసం ప్రసంగించారు. హింసాత్మక ఘర్షణల తర్వాత మోదీ ఇక్కడ పర్యటించడం ఇవాళే తొలిసారి(29 నెలల తర్వాత). 2023 జూలై 20న, హింసపై తొలిసారి పార్లమెంటులో మాట్లాడారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్షాలు విమర్శలు ఎక్కు పెట్టాయి. మోదీ పర్యటన.. మణిపూర్ ప్రజలను అవమానించడమే అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు.

### చురాచాంద్ పూర్ సభలో ప్రధాని మోదీ శాంతి సందేశం

ప్రధాని మోదీ మణిపూర్ పర్యటన పెద్ద విషయమేమీ కాదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. మణిపూర్ చాలా కాలంగా సమస్యల్లో ఉంది. ఇప్పుడు ప్రధాని అక్కడికి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. అది పెద్ద విషయం కాదు. ప్రస్తుతం దేశంలో అసలు సమస్య 'ఓటు దొంగతనం' అని పేర్కొన్నారాయన. ఇక.. మన ప్రధానుల సంప్రదాయం ఇది కాదంటూ మోదీ మణిపుర్ పర్యటనపై ప్రియాంక గాంధీ వాద్రా విమర్శలు గుప్పించారు. "రెండేళ్ల తర్వాత బాధితులను పరామర్శించడానికి వెళ్లడం బాధాకరం. ప్రమాదాలు, విషాదాలు జరిగినప్పుడు ప్రధానులు వెంటనే అక్కడకు వెళ్లే వాళ్లు. స్వాతంత్ర్యం నుంచి అందరూ ప్రధానులు ఇదే సంప్రదాయాన్ని పాటిస్తున్నారు. ప్రధాని మోదీ మాత్రం రెండేళ్లు ఆలస్యంగా దాన్ని పాటిస్తున్నారు అంటూ ఆమె ఎద్దేవా చేశారు.

# ఓటరు సర్వేపై ఆదేశాలు.. మా అధికార పరిధిని అతిక్రమించడమే

**ఇంటర్నెట్ డెస్క్:** బిహార్‌లో ఎన్నికల కమిషన్ ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా ఈ కసరత్తు చేపట్టేందుకు ఎన్నికల సంఘం సన్నద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్‌ను నిర్వహించాలని సుప్రీంకోర్టు లో దాఖలైన పిటిషన్‌కు వ్యతిరేకంగా ఎన్నికల కమిషన్ కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసింది. రాజ్యాంగానికి అనుగుణంగా ఎన్నికల జాబితా సవరణ, ఎన్నికల ప్రక్రియను చేపట్టే ప్రత్యేక అధికారం తమకు ఉందని ఈసీ పేర్కొంది.

అలాంటప్పుడు దేశవ్యాప్తంగా ప్రత్యేక ఓటరు సమగ్ర సర్వేను చేపట్టాలంటూ నిరంతరం ఆదేశాలు ఇవ్వడం.. తమ అధికార పరిధిని అతిక్రమించడమే అవుతుందంటూ ఈసీ వ్యాఖ్యానించింది. ప్రతి సాధారణ, శాసనసభ ఎన్నికలకు ముందు అక్కడ ఉన్న ఓటర్ల జాబితాలలోని ఖాళీలను భర్తీ చేయాల్సిన బాధ్యత తమకు ఉంటుందని.. అందువల్లే బిహార్ ఎన్నికలకు ముందు ప్రత్యేక సమగ్ర సవరణను నిర్వహించామని సుప్రీంకు తెలిపింది. ఓటర్ల జాబితా స్వచ్ఛత,




సమగ్రతను కాపాడుకోవడం తన చట్టబద్ధమైన బాధ్యత అని.. ప్రస్తుతం తాము అదే నిర్వహిస్తున్నామని స్పష్టం చేసింది.
బిహార్‌లో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణను సవాల్ చేస్తూ దాఖలైన 10కి పైగా పిటిషన్లను ఈనెల 10న సుప్రీంకోర్టు విచారించింది. ఈ ప్రక్రియను చేపట్టే రాజ్యాంగబద్ధమైన అధికారం ఈసీకి ఉందని స్పష్టంచేసింది. అయితే, ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరగనున్న తరుణంలో దీన్ని చేపట్టడం సమర్థనీయం కాదని అభిప్రాయపడింది. అదే సమయంలో దీనిపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ఆ ప్రక్రియను కొనసాగించవచ్చని చెబుతూనే.. ఓటర్ల గుర్తింపునకు పరిశీలించే పత్రాల జాబితాలో ఆధార్, రేషన్, ఓటరు ఐడీ కార్డునూ చేర్చాలని ఈసీకి సూచించింది. బిహార్ తర్వాత దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ నిర్వహిస్తామని ఈసీ ఇప్పటికే పేర్కొన్న సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది తమిళనాడు, పశ్చిమబెంగాల్, కేరళ, అస్సాం, పుదుచ్చేరిల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ఈ ఏడాది చివర్లోనే ఈసీ ఈ ప్రక్రియ ప్రారంభించే సూచనలు కన్పిస్తున్నాయి. అక్రమ వలసదారులను తొలగించడంతో పాటు ఓటరు జాబితాల సమగ్రతను కాపాడటమే లక్ష్యంగా ఈ చర్యలు (%జుజ%'%ం ూ×=%) ప్రారంభించినట్లు ఈసీ చెబుతోంది. కాగా బిహార్‌లో ఎన్నికలకు కొన్ని నెలల ముందు ఈసీ (%జుశ్రీవష్ఱశీఅ జశీఎఎఱంంఱశీఅ%) ఈ ప్రక్రియ నిర్వహించడంపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. ఈ నేపథ్యంలో తమపై దాఖలైన పిటిషన్‌లపై ఎన్నికల అధికారులు కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేశారు.

# గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు.. 65 మంది మృతి



హమాస్ అంతమే లక్ష్యంగా గాజా స్ట్రిప్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులకు పాల్పడుతోంది. డ్రోన్లు, వైమానిక దాడులతో విరుచుకుపడుతోంది. తాజాగా శుక్రవారం కూడా గాజాలోని పలు ప్రాంతాలపై ఐడీఎఫ్ దళాలు విరుచుకుపడ్డాయి. ఈ దాడుల్లో 60 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. గాజా నగరంలోని ఉత్తర ప్రాంతంపై ఐడీఎఫ్ కాల్పులు జరిపింది. ఈ దాడిలో 65 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఒకే కుటుంబానికి చెందిన 14 మంది ఉన్నట్లు వైద్య వర్గాలు తెలిపాయి. గాజా నగరంలో అట్ ట్వామ్ ప్రాంతంలోని ఇంటిపై జరిపిన దాడిలో వారంతా మరణించినట్లు పేర్కొన్నాయి. అయితే, ఈ దాడులను పాలస్తీనా గ్రూప్ హమాస్ ఖండించింది. పౌరులను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా ఇజ్రాయెల్ యుద్ధ నేరాలకు పాల్పడుతోందని ఆరోపించింది. ఇలాంటి చర్యలు అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించడమేనని పేర్కొంది. హమాస్, ఇజ్రాయెల్ దాడులు రెండేండ్లుగా కొనసాగుతూనే ఉన్నాయి. 2023, అక్టోబర్ 7న ఇజ్రాయెల్ సరిహద్దుల్లోని హమాస్ దాడికి పాల్పడింది. దీంతో 1200 మంది ఇజ్రాయెల్ పౌరులు చనిపోయారు. మరో 251 మందిని బందీలుగా హమాస్ పట్టుకెళ్లింది. ప్రతిగా గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులకు పాల్పడుతున్నది. హమాస్ తుదముట్టించే వరకు గాజాపై దాడులు చేస్తామంటూ ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. ఇందులో భాగంగా గాజా స్ట్రిప్‌పై భీకర దాడులు చేపడుతోంది. ఇక ఈ దాడుల్లో ఇప్పటివరకు 64 వేల మందికిపైగా పాలస్తీనియన్లు మృతిచెందారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి 64,231 మంది పాలస్తీనియన్లు మరణించినట్లు గాజా ఆరోగ్య శాఖ వెల్లడించింది. మరో 400 మందికిపైగా ఆచూకీలేకుండా పోయారని తెలిపింది. మృతుల్లో సగానికిపైగా మహిళలు, చిన్నారులు ఉన్నారని పేర్కొంది.

## మన ప్రధానుల సంప్రదాయం ఇది కాదు..



**ఇంటర్నెట్‌డెస్క్:** జాతుల మధ్య ఘర్షణ జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోదీ మణిపుర్‌లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన పర్యటనపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వయనాడ్‌లో విలేకరులతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మణిపుర్‌లో ఘర్షణలు జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోదీ అక్కడ పర్యటనకు వెళ్లడం దురదృష్టకరమన్నారు. భారత్‌లోని ప్రధానమంత్రుల సంప్రదాయం ఇది కాదంటూ విమర్శించారు. ప్రమాదాలు, విషాదాలు జరిగినప్పుడు ప్రధానులు వెంటనే అక్కడికి వెళ్తారన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అందరు ప్రధానులు ఇదే పాటించారని తెలిపారు. కానీ, మోదీ మాత్రం రెండేళ్ల తర్వాత దీన్ని పాటిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. ఆయన ఇప్పటికే అక్కడ పర్యటించి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. ఇక, మోదీ పర్యటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా తీవ్ర విమర్శలు చేశారు. కాగా.. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో ఉన్న మోదీ మిజోరం రాజధాని ఆయిజోల్ కేంద్రంగా రూ.8,071 కోట్లతో కొత్తగా నిర్మించిన 51.38 కి.మీ. పొడవైన రైలు కారిడార్‌ను ప్రారంభించారు. ఈ పర్యటన దృష్ట్యా మణిపుర్ ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది.

## సొంతింటి కలను కాపాడేందుకు 'ఫండ్'




**ఇంటర్నెట్ డెస్క్:** పన్ను చెల్లించే మధ్యతరగతి ప్రజల్లో చాలా మంది సొంతింటి కలలు సాకారం కాకపోవడంపై సుప్రీం కోర్టు తీవ్రంగా స్పందించింది. ఇళ్ల కొనుగోలుదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల్లో నిధులను కేటాయించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. అటువంటి వాటిని ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రత్యేక నిధి' ఏర్పాటుపై ఆలోచన చేయాలని, అలాంటి ప్రాజెక్టులను స్వాధీనం చేసుకోవడాన్నీ పరిశీలించాలని కేంద్రానికి సూచించింది. నివాస ప్రాజెక్టు విషయంలో ఓ వివాదానికి సంబంధించిన పిటిషన్‌ను జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం విచారించింది. రియల్ డెవలపర్ల చేతిలో గృహ కొనుగోలుదారులు మోసపోకుండా లేదా దోపిడీకి గురికాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకునేందుకు ఓ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించి, దాన్ని అమలు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొంది. దేశ పట్టణీకరణ విధానాలకు అనుగుణంగా ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసేలా చూడాలని స్పష్టం చేసింది.

**మౌన ప్రేక్షకుడిగా ఉండొద్దు..**

రెరాను 'కోరలు తీసిన పులి'గా మార్చొద్దని, అవసరమైన మౌలిక సదుపాయాలు, ట్రైబ్యునళ్లు, సమర్థమంతమైన యంత్రాంగం ఉండాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. అప్పుడే వారి ఆదేశాలు వేగంగా, కచ్చితంగా అమలు అవుతాయని అభిప్రాయపడింది. ఈ విషయంలో ప్రభుత్వం మౌనప్రేక్షకుడిగా ఉండకూడదని హితవు పలికింది. గృహ కొనుగోలుదారులు, ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాలు కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేసింది. నిలిచిపోయిన ప్రాజెక్టులను గుర్తించి, స్వాధీనం చేసుకునేందుకు నేషనల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ లేదా సంబంధిత భాగస్వామ్య పక్షాలతో ఓ సంస్థను ఏర్పాటు చేయడాన్ని పరిశీలించాలని సూచించింది.

## ఢిల్లీలో కలకలం.. తాజ్ ప్యాలెస్ హెూటల్‌కు బాంబు బెదిరింపు



బాంబు బెదిరింపు మెయిల్స్ గత రెండు రోజులుగా కలకలం రేపుతున్నాయి. శుక్రవారం ఉదయం ఢిల్లీ హైకోర్టుకు గుర్తు తెలియని వ్యక్తులు బాంబు బెదిరింపు మెయిల్ చేశారు. ఆ ఘటనను మరువక ముందే మధ్యాహ్నం బాంబే హైకోర్టుకు కూడా అదే తరహా మెయిల్ వచ్చింది. బాంబులతో కోర్టును పేల్చేస్తామని పేర్కొన్నారు.
కానీ పై రెండు ఘటనల్లో కూడా అవి ఆకతాయిలు చేసిన బెదిరింపు మెయిల్‌లు అని పోలీసుల విచారణలో తేలింది. భద్రతా సిబ్బంది బాంబ్ స్క్వాడ్స్‌తో తనిఖీలు నిర్వహించగా ఎలాంటి బాంబులు లభ్యం కాలేదు. ఇవాళ ఢిల్లీలోని తాజ్ ప్యాలెస్ హెూటల్‌కు కూడా బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకుని తనిఖీలు చేయగా ఎలాంటి బాంబు దొరకలేదు. దాంతో అది కూడా ఆకతాయి మెయిలేనని ఢిల్లీ పోలీసులు నిర్ధారించారు.

## రాకెట్లకూ 'దుస్తులు' కుట్టాడు.. 'ఇస్రో' మెప్పు పొందాడు!

**తిరువనంతపురం:** మనుషులకే కాదు.. రాకెట్లకూ 'దుస్తులు' కుట్టారు. టైలరింగ్‌లో తనదైన పనితీరుతో ఇస్రో శాస్త్రవేత్తల్లో ఆదరణ పొందారు. ఆయనే కేరళ నెడుమంగడ్‌లోని వాండా జంక్షన్‌కు చెందిన దర్జీ మోహనన్ (67). అనారోగ్య సమస్యలతో ఇటీవల తుదిశ్వాస విడిచిన ఆయనకు ఇస్రో సిబ్బంది నివాళులర్పించారు. ఓ దర్జీగా దేశ అంతరిక్ష కార్యక్రమాలకు ఆయన అందించిన ప్రత్యేక సేవలను గుర్తుచేసుకున్నారు. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ 1987లో కేరళలోని వలియమాలలో తన కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. అప్పటికే మోహనన్ వాండా జంక్షన్‌లో ఓ చిన్న టైలర్ దుకాణం నడిపేవారు. 1995 నుంచి ఇస్రో ఉద్యోగులకు దుస్తులు కుట్టడం ప్రారంభించారు. అత్యుత్తమ పనితీరుతో అనతికాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. కొన్నాళ్లకు అంతరిక్ష పరిశోధనల్లో ఉపయోగించే పరికరాల విడిభాగాలకూ ఆయన సేవలు విస్తరించాయి. రాకెట్ భాగాలు, ఇతర విడిభాగాలను కప్పి ఉంచేందుకు ఉపయోగించే వస్త్రాలను కుట్టడం ప్రారంభించారు. టైలరింగ్ విషయంలో సాధారణ వాటితో పోలిస్తే ఇస్రో అవసరాలు, ఉపయోగించే మెటీరియల్ ఎంతో భిన్నం. దీనికి అనుగుణంగా ఆయన తనను తాను మెరుగులు దిద్దుకున్నారు. రాకెట్ ప్రయోగాల సమయంలో శాస్త్రవేత్తల కోసం ప్రత్యేకంగా రూపొందించిన యూనిఫాంలు విస్తృత గుర్తింపు పొందాయి. పెద్దగా చదువు లేకపోయినా.. పని విషయంలో తన తండ్రి నిత్య విద్యార్థిగా ఉండేవారని మోహనన్ కుమారుడు రాజేశ్ చెప్పారు.

# నన్ను గుర్తుపెట్టుకోండి.. మర్చిపోవద్దు.. అనుష్క బాటలోనే మరో హీరోయిన్.. సంచలన నిర్ణయం..



అనుష్క శెట్టి ఇటీవలే సోషల్ మీడియాకు బ్రేక్ తీసుకున్నట్లు వెల్లడించింది. తాజాగా మరో హీరోయిన్ సైతం నెట్టింటికి గుడ్ బై చెప్పేసింది. ఇక నుంచి తాను ఎలాంటి పోస్టులు చేయనని.. అభిప్రాయాలను తన ఖాతాలో పోస్ట్ చేయనని చెప్పింది. ఆమె మరెవరో కాదు.. మలయాళంలో స్టార్ డమ్ సంపాదించుకున్న ఐశ్వర్య లక్ష్మి. దక్షిణాదిలో అనేక చిత్రాలతో గుర్తింపు తెచ్చుకుంది. గాడ్సే సినిమాతో తెలుగులోనూ పాపులర్ అయ్యింది. థగ్ లైఫ్, మామన్, కింగ్ ఆఫ్ కొత్త, మట్టి కుస్తీ, పొన్నియన్ సెల్వన్ వంటి చిత్రాల్లో నటించింది. ఇప్పుడు సాయి ధరమ్ తేజ్ సరసన సంబరాల ఏటిగట్టు చిత్రంలో నటిస్తుంది. ఈ క్రమంలోనే సోషల్ మీడియాకు దూరంగా ఉండనున్నట్లు వెల్లడించింది. "ప్రస్తుతం నేను ఉంటున్న ఈ సినిమా అనే ఆటలో ఉండేందుకు సోషల్ మీడియా ఎంత అవసరమో నాకు తెలుసు. చిత్ర పరిశ్రమ స్వభావాన్ని పరిగణనలోకి తీసుకుంటే.. కాలానికి అనుగుణంగా మారడం అవసరమని తెలుసుకున్నాను. అందుకే సోషల్ మీడియా నాకు అనుకూలంగా ఉంటుందని అనుకున్నాను. ఆ నిర్ణయమే అలవాటు పడేలా చేసింది. కానీ ఇది నా పనిని పూర్తిగా డిస్ట్రబ్ చేసింది. నేను చేయాలనుకున్న పనులకు దూరం చేసింది. నాలో దాగి ఉన్న నిజమైన ఆలోచనలను సోషల్ మీడియా దోచుకుంది. నా చిన్న చిన్నఆనందాన్ని కూడా దుఃఖంగా మార్చేసింది. నా భాషను, పదాలను దెబ్బతీసింది. నా ఆనందాలన్నింటినీ తీసివేసింది. సోషల్ మీడియా వల్ల వచ్చిన ఇబ్బందులను ఎదుర్కోనేందుకు చాలా కష్టపడ్డాను. ఇంటర్నెట్ ఊహలకు తగినట్లుగా నేను జీవించలేకపోతున్నాను. ప్రస్తుతం రోజుల్లో ఇన్ స్టా లేని వారిని ప్రజలు మర్చిపోతారని తెలుసు. కానీ నేను ఆ సాహసం చేయడానికి రెడీగా ఉన్నాను. ఇప్పుడు నేను ఇంటర్నెట్ కు దూరంగా ఉంటాను. నా జీవితంలో మరిన్ని బలమైన బంధాల ఏర్పడుతాయని అనుకుంటున్నాను. ఎప్పటిలాగే నన్ను గుర్తుపెట్టుకోండి. మర్చిపోకండి.. ప్రేమతో ఐశ్వర్యలక్ష్మి" అంటూ షేర్ చేసింది.



# సూర్య సినిమాకు రిలీజ్ కష్టాలు

వరస డిజాస్టర్లతో సతమతమవుతున్న సూర్యకు కంగువ, రెట్రో ఇచ్చిన షాకులు మామూలువి కాదు. కమర్షియల్ గా ప్రూవ్ చేసుకున్న ఇద్దరు పెద్ద డైరెక్టర్లతో చేతులు కలిపితే వాళ్లేమో జీవితంలో మర్చిపోలేని ఫ్లాపులు కానుకగా ఇచ్చారు. దెబ్బకు సూర్య మార్కెట్ రిస్కుతో పడిందనే కామెంట్స్ ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఆర్జె బాలాజీ దర్శకత్వంలో తను నటించిన కొత్త సినిమా కరుప్పు షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. ఫాంటసీ టచ్ ఉన్న మాస్ సబ్జెక్టుగా అభిమానుల్లో దీని మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే రిలీజ్ డేట్ విషయంలో టీమ్ ఇప్పటిదాకా ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం విచిత్రం. తొలుత 2026 సంక్రాంతి అనుకున్నారు. కానీ జనవరి 9 జన నాయగన్, జనవరి 14 పరాశక్తి వస్తున్నాయి. వీటి మీదున్న హైప్ తో పోలిస్తే కరుప్పు దరిదాపుల్లో కూడా లేదు. పైగా తెలుగు వెర్షన్ కు పోటీగా రాజా సాబ్, మన శంకరవరప్రసాద్ గారు, అనగనగా ఒక రాజు, రవితేజ 76 అఫీషియల్ గా రేస్ లో ఉన్నాయి. వీటితో పోటీ పడితే కరుప్పు కారు కింద అప్పడంలా నలిగిపోవడం ఖాయం. అందుకే అంత రిస్క్ ఎందుకులే అని భావించి ఏప్రిల్ 14 వైపు చూస్తున్నారని చెన్నై టాక్. అంటే ఇప్పటి నుంచి ఆరు నెలల పైనే సమయం ఉంటుంది. ఇంకో ట్విస్ట్ ఏంటంటే కోరుకున్న రేట్ కి కరుప్పు ఓటిటి డీల్ జరగలేదట. ఇంకో వైపు మన టాలీవుడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరితో సూర్య చేస్తున్న సినిమా శరవేగంగా పరుగులు పెడుతోంది. నిజానికి దీన్ని సమ్మర్ లో రిలీజ్ చేయాలని సితార సంస్థ ప్లాన్ చేస్తోంది. ఇప్పుడు కరుప్పు కనక ఏప్రిల్ కోరుకుంటే అప్పుడు వెంకీ మూవీని దసరా లేదా దీపావళికి వాయిదా వేయాల్సి ఉంటుంది.

# బీసీసీఐ అధ్యక్షుడిగా హర్భజన్ సింగ్!?

స్పోర్ట్స్

భారత క్రికెట్ నియంత్రణ మండలి అధ్యక్ష పదవి రేసులో టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ ఉన్నట్లు తెలుస్తోంది. క్రిక్ బజ్ రిపోర్ట్ ప్రకారం.. బీసీసీఐ అత్యున్నత పదవికి పంజాబ్ క్రికెట్ అసోసియేషన్ 45 ఏళ్ల హర్భజన్‌ను నామినేట్ చేసినట్లు సమాచారం. అయితే నామినేషన్ల అధికారిక జాబితా ఇక వెల్లడించలేదు. కానీ రాష్ట్ర క్రికెట్ సంఘం మద్దతు ఉన్న అభ్యర్థులు మాత్రమే బీసీసీఐ ప్రెసిడెంట్ పదవికి పోటీ చేయడానికి అర్హులు. రోజర్ బిన్నీ పదవి కాలం ముగియడంతో ప్రస్తుతం బీసీసీఐ అధ్యక్షుడి పోస్ట్ ఖాళీగా ఉంది. దీంతో ఈ నెలాఖరులో బీసీసీఐ ప్రెసిడెంట్ తో పాటు ఉపాధ్యక్షుడు, కార్యదర్శి, జాయింట్ సెక్రటరీ, కోశాధికారి పదవులకు ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల అధికారి ఏకే జోటి విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 20, 21 తేదీల్లో నామినేషన్లను స్వీకరిస్తారు. అభ్యర్థులు సెప్టెంబర్ 23 వరకు నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చు. సెప్టెంబర్ 28న ఓటింగ్‌తో పాటు



లెక్కింపు కూడా జరగనుంది. అదే రోజున బీసీసీఐ వార్షిక సర్వసభ్య సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో పంజాబ్ క్రికెట్ బోర్డు ప్రతినిధిగా హర్భజన్ సింగ్ పాల్గొనున్నాడు. అతడితో పాటు బెంగాల్ క్రికెట్ అసోయేషిన్ తరపున భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ సైతం ఈ భేటీకి హాజరుకానున్నారు. వీరిద్దరితో పాటు పలు రాష్ట్ర క్రికెట్ అసోషియేషన్ ప్రతినిధులు పాల్గొనున్నారు. కాగా బీసీసీఐ ప్రెసిడెంట్ రేసులో భజ్జీతో పాటు కిరణ్ మోరే పేరు కూడా వినిపిస్తోంది. ఈసారి బీసీసీఐ బాస్ పదవి వెస్ట్ జోన్ నుంచి దక్కే అవకాశముంది. కిరణ్ మోరే సౌరాష్ట్రకు చెందిన క్రికెటర్. ఇటీవలే సచిన్ టెండూల్కర్ పేరు కూడా అధ్యక్ష పదవికి వినిపించినప్పటికీ, ఆ వార్తలను ఆయన టీమ్ ఖండించింది. కానీ భజ్జీ మాత్రం ఈ వార్తలపై ఇంకా స్పందించలేదు. ఒకవేళ హర్భజన్‌సింగ్‌కే బీసీసీఐ అధ్యక్ష పదవి లభిస్తే.. ఈ బాధ్యతలు చేపట్టిన మూడో భారత క్రికెటర్‌గా నిలవనున్నాడు. ఇంతకుముందు భారత మాజీ క్రికెటర్లు సౌరవ్ గంగూలీ, రోజర్ బిన్నీ బీసీసీఐ బాస్‌గా పనిచేశారు. ఇక భారత్ తరపున 367 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన హర్భజన్, అన్ని ఫార్మాట్లలో కలిపి 700కు పైగా వికెట్లు పడగొట్టాడు. భజ్జీ ప్రస్తుతం రాజ్యసభ సభ్యునిగా కొనసాగుతున్నాడు. 2022లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) తరపున నామనేట్ అయ్యారు.

## హాంగ్‌కాంగ్ ఓపెన్ ఫైనల్లోకి సాత్విక్-చిరాగ్ జోడి



**న్యూఢిల్లీ:** హాంగ్ కాంగ్ ఓపెన్ సూపర్ 500 బ్యాడ్మింటన్ టోర్నీ ఫైనల్లోకి ఇండియన్ మెన్స్ జోడి ప్రవేశించింది. పురుషల డబుల్స్ కేటగిరీలో సాత్విక్‌సాయిరాజ్ రాంకి రెడ్డి, చిరాగ్ శెట్టి వరుస గేమ్‌ల్లో గెలిచి ఫైనల్లోకి అడుగుపెట్టారు. వరల్డ్ నెంబర్ 9 జోడి .. సెమీస్‌లో చైనీస్ తైపికి చెందిన బింగ్ వెయి లిన్, చెన్ చెంగ్ కౌన్‌పై 21-17, 21-15 స్కోరుతో విజయం సాధించారు. ఆరు సార్లు సెమీఫైనల్లో ఓడిన ఈ జంట ఎట్టకేలకే తొలిసారి ఓ టోర్నీ ఫైనల్లోకి ప్రవేశించారు. ఈ టోర్నీలో భారత డబుల్స్ జోడి 8వ సీడెడ్‌గా బరిలోకి దిగింది. గతంలో సాత్విక్ జోడి వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో బ్రాంజ్ మెడల్ గె లుచుకున్నది. సైనా నెహ్వాల్, పీవీ సింధు తర్వాత పలు ఈవెంట్లలో మెడల్స్ సాధించిన ప్లేయర్స్‌గా నిలిచారు.

## ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్ కప్.. ఎయిర్ పిస్తోల్ ఈవెంట్‌లో గోల్డ్ కొట్టిన ఇషా సింగ్



**నింగ్‌బో:** భారత షూటర్ ఇషా సింగ్ అద్భుత ప్రదర్శన ఇచ్చింది. చైనాలోని నింగ్‌బోలో జరుగుతున్న ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్‌కప్‌లో స్వర్ణ పతకాన్ని సాధించింది. 10 మీటర్ల ఎయిర్ పిస్తోల్ ఈవెంట్‌లో .. షూటర్ ఇషా సింగ్ గోల్డ్ మెడల్ సొంతం చేసుకున్నది. నింగ్బో ఒలింపిక్ స్పోర్ట్స్ సెంటర్‌లో జరిగిన ఈవెంట్‌లో.. హెూం ఫేవరేట్ యావో క్వియాన్‌జున్‌ను మట్టికరిపించిందామె. ఫైనల్ ఉత్కంఠభరితంగా జరిగింది. దక్షణి కొరియాకు చెందిన క్రీడాకారిణి ఓహ్ యెజిన్ బ్రాంచ్ మెడల్ గెలుచుకున్నది. ఇషా సింగ్ 242.6 పాయింట్లు సాధించి స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకున్నది. గోల్డ్ మెడల్ సాధించడం సంతోషంగా ఉన్నట్లు ఇషా సింగ్ పేర్కొన్నది.

## భారత్‌తో మ్యాచ్ ముఖ్యం కాదు.. మా టార్గెట్ అదే: పాక్ ఓపెనర్



ఆసియాకప్-2025లో రసవత్తర పోరుకు సమయం అసన్నమైంది. ఈ మెగా టోర్నీలో భాగంగా ఆదివారం (సెప్టెంబర్ 14) దుబాయ్ వేదికగా భారత్-పాకిస్తాన్ జట్లు తలపడనున్నాయి. ఈ హైవోల్టేజ్ మ్యాచ్ కోసం ఇరు జట్లు అన్ని విధాల సిద్ధమైంది. ఇప్పటికే ఈ టోర్నీలో చిరకాల ప్రత్యర్థులు శుభారంభం చేశారు. టీమిండియా తమ తొలి మ్యాచ్‌లో యూఏఈను చిత్తు చేయగా.. పాక్ తమ మొదటి మ్యాచ్‌లో ఒమన్‌ను మట్టికర్పించింది. ఈ మల్టీనేషన్ టోర్నమెంట్లలో పాక్‌పై భారత్‌కు మంచి ట్రాక్ రికార్డు ఉంది. చివరగా ఈ రెండు జట్లు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో పాక్‌ను భారత్ చిత్తు చేసింది. ఇప్పుడు మళ్లీ ఆరు నెలలు తర్వాత దాయాదుల మధ్య క్రికెట్ సమరం జరగనుంది. ఈ మ్యాచ్‌లో కూడా పాక్‌పై పూర్తి ఆధిపత్యం చెలాయించాలని భారత్ పట్టుదలతో ఉంది. ఇక ఈ బ్లాక్ బ్లాస్టర్ మ్యాచ్‌కు ముందు పాక్ యువ ఓపెనర్ సైమ్ అయూబ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తమకు టీమిండియాపై గెలవడం ఒక్కటే ముఖ్యం కాదని, టోర్నీ విజేతగా నిలవడమే తమ లక్ష్యమని అయూబ్ చెప్పుకొచ్చాడు. "మాకు జ్ఞాపకాలు ముఖ్యం కాదు. మా దృష్టింతా ప్రస్తుతం టోర్నమెంట్‌పైనే ఉంది. ఆసియాకప్ విజేతగా మేము నిలవాలనుకుంటున్నాము. టీమిండియాతో మ్యాచ్ ఒక్కటే మాకు ముఖ్యం కాదు. ఛాంపియన్‌షిప్‌ను గెలిచేందుకు మేము ఆతృతగా ఎదురు చూస్తున్నాము" అని ఒమన్‌తో మ్యాచ్ అనంతరం అయూబ్ పేర్కొన్నాడు. కాగా ఒమన్‌తో మ్యాచ్‌లో అయూబ్ బ్యాట్‌తో విఫలమైన బంతితో సత్తా చాటాడు. రెండు కీలక వికెట్లు పడగొట్టి పసికూన పతనాన్ని శాసించాడు. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన పాక్ నిర్ణీత 20 ఓవర్లలో వికెట్ల నష్టానికి 160 పరుగులు చేసింది. పాక్ బ్యాటర్లలో మొహమ్మద్ హ్యారిస్ (43 బంతుల్లో 66) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఒమన్ బౌలర్లలో షా ఫైసల్, ఆమిర్ కలీమ్ మూడేసి వికెట్లు తీయగా.. మొహమ్మద్ నదీమ్ ఒక వికెట్ తన ఖాతాలో వేసుకున్నాడు. అనంతరం లక్ష్య చేధనలో ఒమన్ కేవలం 67 పరుగులకే ఆలౌటైంది. ఫలితంగా 93 పరుగుల తేడాతో పాక్ విజయం సాధించింది. పాక్ బౌలర్లలో సూఫియాన్ ముకీమ్, సయీమ్ ఆయుబ్ ఫాహిమ్ అష్రాఫ్ రెండేసి వికెట్లు సాధించారు. వీరితోపాటు షాహిన్ అఫ్రిది, అబ్రార్ అహ్మద్ , మొహమ్మద్ నవాజ్‌తలా ఒక వికెట్ పడగొట్టారు.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.